www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 10 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to : **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar**

హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 108 | శనివారం | 28 సెప్టెంబర్, 2024

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

✆ : 99484 33277 / 7288825681




# చారిత్రక కట్టడాలకు మెరుగులు

## పర్యాటక ప్రాంతాలుగా చారిత్రక భవనాలు

మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళతామని సీఎం తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు.

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు.


మిగతా 2 లో

### ప్రతిష్టాత్మకంగా మూసీ ప్రక్షాళన

- దత్తత తీసుకోవాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- మూసి వెంబడి పర్యాటక శోభ
- ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని పరిరక్షిస్తాం
- పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- పురాతన మెట్ల బావి పునరుద్ధరణకు సీఐఐ ఒప్పందం

## జగన్‌ను అడ్డుకున్నామా?

- తిరుమల పవిత్రతను ఎవరైనా కాపాడాల్సిందే
- జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



2 లో..

## జగన్‌ను ఏ బిజెపి నేతా అడ్డుకోలేదు

- డిక్లరేషన్‌కు భయపడే తిరుమలకు వెళ్లలేదు
- పొంగులేటి నివాసంలో ఇడి సోదాలకు బిజెపికి సంబంధం లేదు
- ఎంపి రఘునందన్ రావు



2 లో..


పేదల కన్నీళ్లతో ఆడుకుంటే

## పతనం తప్పదు

- పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలి
- హైడ్రా పేరుతో సామాన్యులకు ఇక్కట్లు
- బాధితులకు అండగా నిలిచిన ఎంపి ఈటెల

3 లో..





పొంగులేటి ఇంటిపై

## ఈడీ దాడులు

### ఏకకాలంలో పలు చోట్ల దాడులు

- జూబ్లీహిల్స్‌లోని మంత్రి ఇంటితో సహా 16 చోట్ల సోదాలు
- ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందాలు
- గతంలో ఎన్నికలకు ముందు ఐటీ తనిఖీలు
- తాజాగా ఈడీ ఎంట్రీతో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్



## హైటెక్ సిటీలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్

- అదనంగా 5 వేల మందికి ఉద్యోగాలు
- హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ వెల్లడి



# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- అన్ని హామీలను ఎగవేస్తున్న సీఎం
- సిద్దిపేట రైతు ధర్నాలో హరీష్ రావు



.. 3లో

నేడు నగరానికి

## రాష్ట్రపతి

ముర్ము రాక సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒకరోజు పర్యటనకు శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఇక్కడ నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. దీంతో ఆమె పర్యటన సందర్భంగా పలు

మిగతా 2 లో



# ఉద్రిక్తంగా మూసీ ప్రక్షాళన

### సర్వేను అడ్డుకున్న నిర్వాసితులు

- పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం
- ఏళ్లుగా ఇక్కడే స్థలాలు కొనుక్కుని ఉంటున్నామని వెల్లడి
- రజాపందర నగర్ వద్ద రోడ్డెక్కి ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** గ్రేటర్ హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ పక్రియ శరవేగంగా జరుగుతోంది. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ గర్భంతోపాటు పరివాహక ప్రాంతంలో కట్టుకున్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇతర నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో మహానగరంలో ఎక్కడ చూసినా మూసీ ప్రక్షాళన అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఏళ్ల తరబడి నివాసముంటున్న తమను నివాసాల నుంచి వెళ్లగొడుతుండడంతో నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు.

మిగతా 2 లో





# భవనాన్ని ఎలా కూలుస్తారు?

సోమవారంలోగా సమాధానం చెప్పండి.. హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** అమీన్‌పూర్ చెరువుకు సంబంధించిన కేసు విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ సోమవారం విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ఇటీవల ఓ భవనాన్ని హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని చెప్పినా పట్టించుకోకుండా కూల్చేశారని బాధితుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ వివరణ ఇవ్వాలని సూచించిన హైకోర్టు.. నేరుగా లేదా ఆన్‌లైన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

# డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ

- నగదు, బంగారంతో పరార్..
- బెంగాల్లో పట్టుకున్న పోలీసులు

..2లో



# చారిత్రక కట్టడాలకు మెరుగులు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించు కోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు. నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం



చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్ధరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకుని వచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.



# హైటెక్ సిటీలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్

**హైదరాబాద్,సెప్టెంబర్27 :** హైటెక్ సిటీలో హెచ్‌సీఎల్ త్వరలో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించనుంది. ఇందులో అదనంగా 5 వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగాలను కల్పించనుంది. శుక్రవారం సచివాలయంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణతో పాటు, విద్యా వనరులను విస్తరించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో హెచ్‌సీఎల్ భాగస్వామ్యం ఉండాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువకులకు ప్రయోజనం చేకూర్చే నైపుణ్యాభివృద్ధికి హెచ్‌సిఎల్‌తో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉపాధి అవకాశాల కల్పనకు హెచ్‌సీఎల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హెచ్‌సీఎల్‌కు రాష్ట్ర ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని అన్నారు. హెచ్‌సీఎల్ వ్యూహాత్మక భాగస్వామ్యం యువతకు ఉద్యోగాలను కల్పించటంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాలను నేర్పించి సాధికారత కల్పించేందుకు చేపట్టే కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని రోష్నీ నాడార్ అన్నారు. ఉపాధి అవకాశాలతో పాటు సాంకేతిక సామర్థ్యాలను ఊఅఇ ఉఖఎ పెంపొందిస్తుందని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వంతో తమ కంపెనీ భాగస్వామ్యం పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి అభ్యాసకులకు సాధికారత కల్పిస్తుందని అన్నారు. ఔత్సాహిక సాంకేతిక నిపుణులను తయారు చేస్తుందని చెప్పారు. స్కిల్ యూనివర్శిటీతో పాటు హెచ్‌సిఎల్ విద్యా కార్యక్రమాలను తెలంగాణలో ఉన్న ఇతర విశ్వవిద్యాలయాలకు విస్తరించే ప్రణాళికలు, దీంతో ఎక్కువ మంది లబ్ది పొందుతారనే ఆలోచనలను కూడా ఈ సమావేశంలో పంచుకున్నారు. హెచ్‌సీఎల్ రెండేండ్ల కిందట తమ నైపుణ్య విభాగం ఉఖఎని ప్రారంభించింది. దీంతో దేశీయ భాషల్లో సాంకేతిక కోర్సులను అందిస్తోంది. ప్రధానంగా సాంకేతిక విద్యలో భాషా అవరోధాలు తొలిగించేందుకు కృషి చేస్తోంది.

# మహిళాభివృద్ధికి లక్షకోట్లు ఖర్చు

## సరస్ ఫెయిర్‌లో సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** ఐదేళ్లలో మహిళల కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు పెడతామని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సమర్థంగా ఉంటేనే కుటుంబం వృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్‌లోని పీపుల్ ప్లాజాలో సరస్ ఫెయిర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. 17 రకాల వ్యాపారాలు గుర్తించి వడ్డీలేని రుణాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టే పని మహిళా గ్రూపులకే ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేస్తామన్నారు. ఈ సరస్ ఫెయిర్ అక్టోబర్ 7 వరకు కొనసాగనుంది. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో తయారు చేసిన వస్తువుల్ని ఇక్కడ ప్రదర్శనలో ఉంచారు. అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 500 మంది మహిళలు ఈ ఫెయిర్‌లో పాల్గొంటున్నారు.

# రుణమాఫీపై 30న బిజెపి ధర్నా

## ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** ఈ నెల 30న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భాజపా 24 గంటల రైతు రుణమాఫీ అమలు సాధన దీక్ష చేపట్టనుంది. ఇందిరా పార్క్ వద్ద చేయనున్న దీక్షా స్థలిని భాజపా శాసన సభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎన్వీ సుభాష్, పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిందని భాజపా నేతలు విమర్శించారు. రైతు రుణమాఫీపై సీఎం, మంత్రులు విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందంటే, మంత్రులు మరికొంతమందికి చేస్తామని చెబుతున్నారన్నారు. రైతు భరోసా ఊసే లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. భాజపా చేసే పోరాటానికి రైతులు పెద్ద సంఖ్యలో మద్దతు తెలపాలని కోరారు.

# డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ

## నగదు, బంగారంతో పరార్.. బెంగాల్లో పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్27 :** తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. ప్రభుత్వంలో టాప్ 2 ప్లేస్‌లో ఉన్న భట్టి ఇంట్లోనే దొంగలు పడటం ఇప్పుడు సంచలనంగా మారింది. ఆయన ఇంట్లోంచి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఈ దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఆచూకీ కోసం గాలించగా.. వారంతా పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు బీహార్‌కు చెందిన రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్‌గా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. బెంగాల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంతో.. వారిని అదుపులోకి తీసుకునేందుకు బంజారాహిల్స్ పోలీసులు బెంగాల్‌కు వెళ్లారు. ఇటీవల టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఇంట్లోనూ చోరీ జరిగింది. ఇంట్లో పని చేసే వ్యక్తే ఈ చోరీకి పాల్పడ్డాడు. ఏకంగా రూ. 10 లక్షలు ఎత్తుకెళ్లాడు. మోహన్ బాబు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ దొంగను పట్టుకున్నారు. తిరుపతిలో నిందితుడిని గుర్తించిన పోలీసులు.. అతను దోచుకున్న సొమ్మును రికవరీ చేశారు. ఇప్పుడు భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరగడం సంచలనంగా మారింది. నమ్మి తీసుకొచ్చి.. ఇంట్లో పని కల్పించి.. ఆశ్రయమిస్తే కొందరు కేటుగాళ్లు ఇలా విశ్వాస ఘాతుకానికి పాల్పడుతున్నారు. అన్నం పెట్టిన ఇంటికే కన్నం పెడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖుల ఇళ్లలోనే ఇలా జరిగితే.. సామాన్యుల ఇళ్ల పరిస్థితి ఏంటోనని ఆందోళన చెందుతున్నారు. కొత్త వారిని పనిలో పెట్టుకోవాలంటేనే జంకుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. పని పేరుతో ఇళ్లలో చేరిపోయి.. దోపిడీలకు పాల్పడిన ఘటనలు నగరంలో చాలా వెలుగుచూశాయి.

# ఉద్రిక్తంగా మూసీ ప్రక్షాళన




మొదటి పేజీ తరువాయి

మూసీ ప్రక్షాళనలో భాగంగా పరిపరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వేను వేగవంతం చేశారు. బఫర్ జోన్,మూసీ రివర్ బెడ్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చైతన్యపురి వినాయక్‌లో మూసీ సర్వేకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డగించారు. మా ఇండ్లు కూల్చొద్దు. మాకు అన్ని రకాల రిజిస్ట్రేషన్ ఉన్నాయి. కరెంట్, వాటర్ సప్లయ్ ఉన్నాయి. ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ అధికారులను స్థానికులు, కార్పొరేటర్లు నిలదీశారు. ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు రాజేంద్రనగర్ తహసీల్దార్ సిబ్బందిని, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను సర్వే వద్దు వెళ్లిపోండంటూ మహిళలు అడ్డుకున్నారు. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ రోడ్డుకు అడ్డంగా కూర్చుని డిఫెన్స్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. తమకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు నినాదాలు చేశారు. మూసీనది లోపల, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు మొదటి విడతలో నదీ గర్భంలోపల కట్టుకున్న ఇళ్లు, నిర్మాణాలను తొలగించేందుకు రెవెన్యూ, మూసీ అధికారులు ముందుకుసాగుతున్నారు. గురువారం లంగర్‌హౌజ్‌లోని ఆశ్రంనగర్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, కిషన్‌బాగ్, శంకర్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్, చైతన్యపురి, తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు నిర్వాసితుల నుంచి ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లులను సేకరించారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిగోడకు ఆర్‌బీ-ఎక్స్ అంటే రివర్‌బెడ్‌లో ఇల్లు ఉందని సూచిస్తూ ముద్రవేశారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని భరోసా కల్పించాలని సూచించింది. కాగా, గతంలో చేపట్టిన సర్వే ప్రకారం.. మూసీ పరివాహకం 55 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 12,184పైగా అక్రమ కట్టడాలున్నట్లు రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులు తేల్చారు. నదీగర్భంలో 1,595 నిర్మాణాలను గుర్తించారు. ఇందులో 288 భారీ నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే నది సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల వరకు ఉన్న నిర్మాణాలను బఫర్‌జోన్ కింద గుర్తించారు. ఇందులో మొత్తం 7,851 అక్రమ నిర్మాణాలు, 1,032 భారీ నిర్మాణాలున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 3,004 అక్రమ కట్టడాలున్నట్లు తేల్చారు. నదీగర్భంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్న మాదిరిగానే.. బఫర్‌జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్వాసితులకు కూడా రెండు పడకల ఇంటిని ఇవ్వనున్నారు. బఫర్‌జోన్‌లోని ప్రైవేట్ స్థలాల్లో చేపట్టిన భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు మాత్రం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంతోపాటు ఇంటి వ్యయాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రధానంగా చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనుగోలు చేసిన వారు హైరానా పడుతున్నారు. ఇదిలా ఉండగా, నదీ సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఇళ్లు, భారీ నిర్మాణాలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రూ. లక్షలు, కోట్లు వెచ్చించి అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, ఇతరులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయంలో తమను ఇక్కడి నుంచి పంపిస్తారోనని టెన్షన్‌కు లోనవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా గండిపేట మండలంలో అధికారుల బృందం సర్వే చేపట్టింది. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు బైరాగిగూడ, హైదర్షాకోట్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న ఇళ్లను గుర్తించి వాటికి మార్కింగ్ చేశారు. అధికారులు నిర్వహిస్తున్న ఈ సర్వేకు పోలీస్ బందోబస్తును కూడా కల్పించారు.

# పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు






**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** తెలంగాణ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం ఏకకాలంలో 15 చోట్ల తనిఖీలు చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. హిమాయత్ సాగర్‌లో గల ఫామ్ హౌస్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూతురు, బంధువుల ఇళ్లలో రైడ్స్ కొనసాగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాస రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఇన్ ఫ్రా కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. కంపెనీ ఎండీ, డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో 15 బృందాలు తనిఖీలు చేపట్టింది. ఖమ్మంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇంటిలో రైడ్స్ కొనసాగుతున్నాయి. ఢిల్లీ జోనల్ అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసింది. నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనికి సంబంధం లేదని తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కూడా పొంగులేటి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరుగుతున్న రైడ్స్ దానికి కొనసాగింపు అని తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి చిన్న వయస్సులోనే బిలియనీర్‌గా మారారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ వ్యవహారాలను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. హర్ష రెడ్డి పేరుతో రూ.1300 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇది చర్చనీయాంశం అవుతుంది. ఆ క్రమంలో వరసగా ఈడీ రైడ్స్ జరగడం చర్చకు దారితీస్తోంది.

# జగన్‌ను అడ్డుకున్నామా?

- జగన్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారా
- అబద్ధాలతో ప్రజలను మోసం చేయలేరు
- తిరుమల పవిత్రతను కాపాడాల్సిందే
- జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ చంద్రబాబు

**అమరావతి,సెప్టెంబర్ 27 :** వైకాపా అధినేత జగన్‌ను తిరుమలకు వెళ్ల వద్దని ఎవరూ చెప్పలేదని, ర్యాలీలు, జనసమీకరణలు చేయొద్దని మాత్రమే చెప్పామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల అంశంపై జగన్ చేసిన ఆరోపణలు ఖండించారు. వెలగపూడిలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. నోటీసులు ఇచ్చారు, నిలుపుదల చేశారని ఆరోపిస్తున్నారు.. జగన్‌కు ఏమైనా పోలీసులు నోటీసులు ఇచ్చారా అని ప్రశ్నించారు. జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే.. మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. అబద్దాలు ప్రచారం చేస్తూ.. ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఇటీవల తితిదేలో చోటుచేసుకున్న పరిణామాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో భక్తులు ఆందోళనలో ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో తిరుపతిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంది. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి. తిరుమలకు వెళ్లాలంటే ఎవరైనా ఆచారాలు, నియమాలు పాటించాల్సిందే. ఆచారాలు పాటించకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. భక్తులు పవిత్రంగా భావించే క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇతర మతాలను గౌరవించాలి. సొంత మతాన్ని ఆచరించాలని చంద్రబాబు అన్నారు. ఇంతకుముందు జగన్ నియమాలు ఉల్లంఘించి తిరుమల వెళ్లారు. చాలా మంది డిక్లరేషన్ ఇచ్చి గౌరవంగా దర్శనం చేసుకున్నారు. ఇతర మతాలను గౌరవించడం అంటే.. ఆయా ఆలయాల సంప్రదాయాలను పాటించడమే. బైబిల్‌ను నాలుగు గోడల మధ్యే ఎందుకు చదవాలి.. చర్చికి కూడా వెళ్లి బైబిల్ చదవొచ్చు. చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెబుతున్నారు. నెయ్యి కల్తీ జరగలేదని అంటున్నారు. ఏఆర్ డెయిరీ 8 ట్యాంకర్లు పంపింది.. అందులో 4 ట్యాంకర్లు వాడారు. ఈ నివేదిక ఇచ్చింది ఎన్‌డీడీబీ.. మేం కాదు. ఈ నివేదిక దాస్తే మేం తప్పు చేసినట్లే అవుతుంది. నెయ్యి కల్తీ జరగలేదని మీరు ఎలా చెబుతున్నారు. అడల్టరేషన్ పరీక్షకు గతంలో మీరు ఎందుకు పంపలేదు? టెండర్లు పిలిచేందుకు నిబంధనలు ఎందుకు మార్చారో చెప్పాలి? నాసిరకం పదార్థాలతో ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. ఈవో చెప్పలేదు.. నివేదికలు లేవు అంటూ అబద్ధాలు చెబుతున్నారు. రామతీర్థం, అంతర్వేది ఘటనలపై ఇప్పటి వరకు విచారణ జరగలేదు. క్రైస్తవుడిని అని ఒప్పుకొన్నాక డిక్లరేషన్ ఇచ్చేందుకు ఇబ్బంది ఏంటి? మీరు చేసిన అబద్ధాలను ఖండించకుంటే అవే నిజమని అనుకుంటారు. తప్పు జరిగినప్పుడు విచారం వ్యక్తం చేయాలి.. ఎదురుదాడి కాదు. స్వామి వారికి మీరు చేసిన అపచారాలు నేను కప్పిపుచ్చాలా? రాజకీయ ముసుగులో నేరస్థులు వస్తే ఇలాంటివే జరుగుతాయని అన్నారు. రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు, అర్హతలు మీకున్నాయా? ఇష్టమైతేనే తిరుమలకు వెళ్లండి లేకపోతే వెళ్లొద్దు. తిరుమలకు వెళ్తే ఆలయ సంప్రదాయాలు పాటించాల్సిందే. అన్య మతస్థులు ఎవరు వచ్చినా తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిందే. భక్తుల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెవరిచ్చారు. దళితులను ఆలయాల్లోకి రానీయడం లేదని మీకెవరు చెప్పారు? సీఎంగా ఉన్నప్పుడే చట్టాలను ఉల్లంఘించానని ఎలా చెబుతారు? చట్టాలను సంప్రదాయాలను గౌరవించడంలో మొదటి వ్యక్తిగా సీఎం ఉండాలి. స్వామివారిని రాజకీయాలకు, వ్యాపారాలకు వాడుకోవడం మీరు చేసిన తప్పు. తితిదే అధికారుల నియామకంలో మీరు చేసింది అధికార దుర్వినియోగం. తిరుమలలో తెలిసీ తెలియక పొరపాట్లు చేస్తే సంప్రోక్షణ చేస్తారు. ఈ నెల 23న శాంతియాగం చేశారు. క్వాలిటీ, స్వచ్ఛత పవిత్రత చాలా ముఖ్యం. వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అపవిత్రత జరగకుండా చూస్తాం. కల్తీ ఘటనలో తప్పు చేసిన అందరిపై చర్యలు ఉంటాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

# నేడు నగరానికి రాష్ట్రపతి

## ముర్ము రాక సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా పలుచోట్ల ఆంక్షలు విధించారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాళ్లను పరిశీలించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ఎ÷-లాజా, టివోలి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం 28న నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, నల్సార్ ఛాన్సలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహులు విచ్చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ వీసీ క్రిష్ణదేవరావ్ మీడియాకు వెల్లడించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
28 సెప్టెంబర్ 2024


# సిఎం సహాయనిధికి రిలయన్స్ 20 కోట్ల విరాళం



ఎన్టీఆర్, మహేశ్ బాబు, సాయిధరమ్‌తేజ్, విశ్వక్‌సేన్ సహా పలువురు విరాళాలు అందించారు.

**హైదరాబాద్,సెప్టెంబం 27 :** వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందుతున్నాయి. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళాన్ని అందజేసింది. రూ.20 కోట్ల చెక్కును సీఎంఆర్‌ఎఫ్‌కు అందజేశారు. శుక్రవారం ఉదయం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి ఎం ఎస్ ప్రసాద్, బోర్డు సభ్యులతో పాటు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రిలయన్స్ గ్రూప్ మెంటార్ పి వి ఎల్ మాధవరావులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిసి ఆయనకు రూ.20 కోట్ల చెక్కును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వరద సంభవించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పూర్తిగా నీట మునిగింది. అనేక మంది ఇళ్లను కోల్పోయారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు చిరంజీవి, బాలకృష్ణ,



# పేదల కన్నీళ్లతో ఆడుకుంటే పతనం తప్పదు

**పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలి**
**హైడ్రా పేరుతో సామాన్యులకు ఇక్కట్లు**
**బాధితులకు అండగా నిలిచిన ఎంపి ఈటెల**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ డ్రామాలు ఆడుతోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు చేశారు. పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. ఏళ్లుగా ఉంటున్న వారిని ఎలా ఖాళీ చేయిస్తారని ప్రశ్నించారు. ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఆర్థిక మంత్రిగా చెబుతున్నాను.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. అప్పుల ఊబిలో రాష్ట్రం కురుకుపోయిందని అన్నారు. పేదల కన్నీళ్లతో ఆడుకుంటే రేవంత్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు. హైడ్రాను నియమించిన రోజే ఇది డ్రామా అని చెప్పానని అన్నారు. హైడ్రా అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు చుట్టూ ఉంది.. ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పేదల ఇళ్లను కూల్చవద్దని ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ మూసీ పరిసర ప్రాంతాల్లో ఈటల రాజేందర్ శుక్రవారం పర్యటించి బాధితులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పేదలపై కనికరం లేకుండా రేవంత్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. జొన్నల బండ వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిని కూడా కూల్చేందుకు రేవంత్ ప్రభుత్వం పనులు చేస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. మూసీని సుందరీకరణ చేస్తే తమకు ఇబ్బంది లేదు.. కానీ ఎన్నడో భూమి కొన్న వారు ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్నారని తెలిపారు. లక్షలు పెట్టి కొన్న ఇళ్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామనడ భావ్యంకాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ప్రాంతాల్లోకి ఏనాడూ మూసీ నుంచి వరద నీరు రాలేదని తెలిపారు. హైడ్రా పేరుతో రేవంత్ ప్రభుత్వం బస్తీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మినందుకు ప్రజలకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఖబడ్దార్ రేవంత్.. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంపై నివేదిక ఇస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చట్టాలు, జడ్జీల మీద నమ్మకం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణ రేవంత్ జాగిర్ కాదని... ప్రజలు ఓట్లు వేస్తే సీఎం అయ్యారన్న విషయం గుర్తుపెట్టుకుని మసలుకోవాలని ఈటల సూచించారు. ప్రజల మీద దౌర్జన్యం చేయడం సరికాదని అన్నారు. అవసరమైతే లక్షలాది మందితో రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హైడ్రా విషయంలో హైకోర్టుకు వెళ్తామని.. తాము చూస్తూ కూర్చోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.

# జగన్‌ను ఏ బిజెపి నేతా అడ్డుకోలేదు

- డిక్లరేషన్‌కు భయపడే తిరుమలకు వెళ్లలేదు
- డిక్లరేషన్ సంగతి తెలిసీ రాజకీయం చేయడం తగదు
- పొంగులేటి నివాసంలో ఇడి సోదాలకు బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు

**ఖమ్మం,సెప్టెంబర్27 :** తిరుమలకు తాను వెళ్తానంటే బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. వైసీపీ అధినేతను బీజేపీ నేతలు ఎవ్వరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే జగన్ తమ పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు జగన్ చేసిన వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. ఖమ్మం పర్యటన సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ... 'డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే తిరుమలకు జగన్ వెళ్లలేదు. బీజేపీ నేతలు ఆయణ్ని అడ్డుకోవడానికి చూశారనేది పచ్చి అబద్ధం. డిక్లరేషన్‌పై సంతకం పెట్టలేకే బీజేపీపై ఆయన బురదజల్లుతున్నారు. అన్యమతస్తులు దేవాలయాల్లోకి వెళితే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలని రాజ్యాంగంలో ఉంది. మసీదులోకి వెళ్తే టోపీ, కర్చీఫ్ పెట్టుకుంటున్నారు. అలాగే హిందూ ఆలయాలకు వస్తే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలి. 5సార్లు తిరుమలకు వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించినట్లు స్వయంగా జగనే చెప్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు తిరుమలకు వైసీపీ అధినేత వెళ్లారు. ఆయన తిరుమలకు రావడంలో ఎలాంటి తప్పూ లేదు. అయితే ఆలయ నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. దానిపై సంతకం పెట్టాలనే హిందూ సమాజం ఆయణ్ని అడిగింది. ఇది ఫ్యాన్ పార్టీ అధినేతకే కాదు.. అందరికీ వర్తిస్తుంది. ప్రతి రోజూ వేల మంది దళితులు తిరుమలకు వెళ్తున్నారు. ఇప్పటివరకూ తిరుమల వద్ద కులం పంచాయితీ లేదు. కానీ ప్రస్తుతం జగన్ ఆ ప్రస్తావన తెస్తున్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెడితే పాస్టర్లతోనో లేక విదేశాల నుంచి వచ్చే ఫండ్స్‌కు ఇబ్బంది వస్తుందనో ఏమో ఆయన సంతకం పెట్టలేక తిరుమల పర్యటనపై వెనక్కి తగ్గారని మండిపడ్డారు. అన్యమతస్తులు పవిత్ర తిరుమల ఆలయానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే. కేవలం ఇక్కడే కాదు.. చాలా హిందూ ఆలయాల్లో ఈ విధానం ఉంది. దేశంలో చాలా ఆలయాల్లో డిక్లరేషన్ నిబంధన ఉంది. మీరు ఏపీ సీఎంగా ఉన్నప్పుడు కూడా ఈ విధానం ఉంది. బీజేపీనో, రఘునందన్ రావో దీన్ని తీసుకురాలేదు. శ్రీవారి లడ్డూ తయారీకి టెండర్లు ఏ విధంగా పిలుస్తారో.. అలాగే అన్యమతస్తులు తిరుమలకు వస్తే డిక్లరేషన్ ఇవ్వాలి. దీనిపై సంతకం పెట్టడం ఇష్టం లేకే తనను బీజేపీ నేతలు అడ్డుకునేందుకు ప్రయత్నించారని జగన్ చెప్తున్నారు. సంతకం పెడితే తన మతం వారికి కోపం వస్తుందనే భయంతోనే తిరుమల పర్యటన జగన్ రద్దు చేసుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఐటీ దాడులు ఇప్పుడు కొత్తగా జరగడం లేదు.. ఎప్పట్నుంచో జరిగేవే. మేము ఐటీ దాడులతో పొంగులేటిని భయపెట్టి బీజేపీలోకి తీసుకోవాలని అనుకోవడం లేదు. అలా అనుకుంటే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలనే మా పార్టీలోకి తీసుకుంటాం. చట్టం ముందు అందరూ సమానమే. ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టని వాళ్ల మీద ఐటీ, ఈడీ దాడులు జరుగుతాయి. పొంగులేటి ఇంటి మీద జరిగిన దాడితో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదు. చట్టానికి ఏ పార్టీ అయినా ఒకటే. గతంలో పొంగులేటి కుమారుడి విషయంలోనూ విచారణ జరిగింది' అని అన్నారు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- అన్ని హామీలను ఎగవేస్తున్న సిఎం
- సిద్దిపేట రైతు ధర్నాలో హరీష్ రావు



**సిద్దిపేట,సెప్టెంబర్ 27 :** ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డెడ్‌లైన్ విధించారు. దసరా లోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి.. లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరులో రైతులు నిర్వహించిన ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్. కానీ కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు. కేసీఆర్ రాకముందు కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంటు ఇచ్చిండు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా కడుపునిండా రైతులకు కరెంటు ఇచ్చిండు. కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. కేసీఆర్ 24 గంటలు కరెంట్ అందించాడు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఏదో మీటింగ్‌లో అంటున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఎట్లా వచ్చింది ఇప్పుడు ఎందుకు వస్తలేదని కరెంట్ అధికారులను ఆమె అడిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది? కరోనా లేదు అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడం లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఉండగా నాట్లు పడే వరకు రైతుల ఫోన్లలో టింగు టింగ్ అని రైతుబంధు పడేది. ఇప్పుడు నాట్లు అయి, కలుపై, పంటకు మందు కొట్టుడు కూడా అయిపోయింది. పంట కోతకు ఉన్నా, దసరా పండుగ దగ్గరకు వస్తున్నా ఇంకా రైతుబంధు పడలేదు. మాటలు మాత్రం కోటలు దాటుతాయి. అన్ని వంకర మాటలే కానీ రైతులకు మాత్రం రైతుబంధు వేస్తలేదు రేవంత్ రెడ్డి. రైతుబంధుకు కేసీఆర్ ఉండంగా ఎకరానికి రూ.4,000 ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ.5,000 ఇస్తానని ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ. 8,000 చేస్తా అన్నాడు గెలిస్తే చేస్తుండే. కాంగ్రెస్ గెలిచి రూ. 7,500 రైతుబంధు ఇస్తా అన్నారు. పోయిన యాసంగికి రూ. 5,000 ఇచ్చింద్రు. ఈ పంటకు మొత్తానికి ఎగబెట్టారని హరీశ్‌రావు మండిపడ్డారు. ల్గ÷తులను అప్పుల పాలు చేస్తున్నడు రేవంత్ రెడ్డి. పంట పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడింది. అబద్దాలు చెప్పి కుంటి సాకులు చెప్పి ఇప్పటిదాకా రైతులకు రైతుబంధు పైసలు ఇవ్వలేదు. రాష్ట్రంలో రైతులను ఆగం చేయడం కాదా? కేసీఆర్ ఒక్కసారి కాదు 11 సార్లు రైతుబంధు ఇచ్చిండు. ఊరు ఊరుకి కొనుగోలు కేంద్రాలు పెట్టి టైమ్‌కు వడ్లు కొనుడు అయినా, వడ్లను కొన్న పైసలు కూడా మూడు రోజులనే రైతులకు అందించిండు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయింది అంటున్నాడు. వచ్చి రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ చూడు రేవంత్ రెడ్డి. కాళేశ్వరం కూలిపోతే నీళ్లు ఎట్లా వచ్చినాయో చూడు మరి. రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెలవదు. కాళేశ్వరంలో 100 భాగాలు ఉంటాయి. ఒక్క భాగంలో 160 పిల్లర్లలో రెండు పిల్లర్లకి చిన్న పగుళ్లు వచ్చినాయి దానికి కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని అబద్ధ ప్రచారం చేస్తున్నాడు. ఎన్నడైనా ఏదైనా కట్టిన ముఖం అయితే రేవంత్ రెడ్డికి తెలిసేది. కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు, 19 పంప్ హౌస్‌లు, 18 రిజర్వాయర్లు, సొరంగాలు, కాలువలు, పైపులైన్లు. ఇండ్ల రెండు పిల్లర్లకు మాత్రమే పగుళ్లు వచ్చాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# మాది నిర్మాణం.. మీది విధ్వంసం

**డబుల్ ఇళ్ల నిర్మాణమే ఇందుకు సాక్ష్యం.. ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకుపోతోంది. ఇప్పటికే కొన్ని వందల నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అనేక మందికి నోటీసులు కూడా ఇచ్చారు. తాజాగా మూసి పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కన్నేసింది. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. అయితే హైడ్రా కూల్చివేతలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. హైడ్రా టార్గెగా మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్ష్యం ఇదే అంటూ పేర్కొన్నారు. మేము నిర్మిస్తే - మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం - మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి - లక్షల కూల్చివేతలు మీవి. మూసి నది సాక్షిగా ఇదిగిదిగో మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్ష్యం ఇదే. కట్టలేదన్నారు - ప్రజలను మభ్యపెట్టాం అన్నారు - మరి లక్ష ఇండ్లు రాత్రికి రాత్రికి ఎక్కడ నుంచి పుట్టుకొచ్చాయి చిట్టి.. మీ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన డబుల్ లెక్కలు చూసి మతిపోతుందా.. కేసీఆర్ నిజం, అయన హామీలు నిజం ఆయన మాట నిజం అని తెలిసి మింగుడుపడటం లేదా. మీ జూటా మాటలు, మీ కుట్రలకు, మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఇవ్వాళా కేసీఆర్ నిర్మాణాలే దిక్కయ్యాయి. కేసీఆర్ లక్ష డబుల్ నిర్మాణాలు నిజం - కేటాయింపులు నిజం. మీ నాలుకలు తాటి మట్టాలు కాకుంటే ఇంకోసారి అబద్దాలు మాట్లాడకండి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఔటర్‌ను 7,380 కోట్లకు అమ్ముకున్నారు

- హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా
- మూసీ నిర్వాసితులకు అన్యాయం మాట అబద్ధం
- పాతబస్తీ మెట్రోను అడ్డుకునే కుట్రలు
- బీఆర్‌ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం



**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** కాంగ్రెస్ పార్టీ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.7,380 కోట్లకు అమ్ముకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. భారాస హయాంలో హైదరాబాద్‌పై పెట్టిన ఖర్చు వివరాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయన్నారు. పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణాన్ని అడ్డుకున్నారని విమర్శించారు. 'మూసీ' నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్న ప్రతిపక్షం ఆరోపణలను మంత్రి ఖండించారు. మూసీ బఫర్ జోన్, ఎఫ్టీఎల్‌ను ఎక్కడ ముట్టుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మూసీ ప్రజలకు 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రకటించారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయం మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అధికారంలో ఉంటే ఒకలా.. అధికారం కోల్పోతే మరోలా తాము మాట్లాడమని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. మూసీ రివర్ బెడ్ నివాసాల సర్వే జరుగుతుందని.. అక్రమ కట్టడాలు అయినా.. ఇళ్లను కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకు అమ్ముకుంది గత బీఆర్‌ఎస్ పార్టీ కాదా! అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో కృష్ణా, గోదావరి నీళ్లు ఒక్క టీఎంసీ అయినా తెచ్చారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో చేసింది ఏంటి అంటే శూన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను డిస్టర్బ్ చేయలేదని అన్నారు. గతంలో హైదరాబాద్‌లో భారీ వర్షాలు వస్తే రూ. 10వేలు బీఆర్‌ఎస్ కార్యకర్తలు పంచుకొని చేతులు దులుపుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ప్రజలపై మాజీ మంత్రి కేటీఆర్‌కు ప్రేమ ఉంటే నన్ను కలిసి మీ అభిప్రాయం పంచుకోండి. రాబోయే రోజుల్లో రూ. 5500 కోట్లతో మూసీకి గోదావరి నీరు తెచ్చే ఆలోచన చేస్తున్నాం. ఒళ్లు, నాలుక దగ్గర పెట్టుకుని వాస్తవ విమర్శ చేయాలి..లేదంటే పర్యవసానం తప్పదు! బీజేపీ - బీఆర్‌ఎస్ పార్టీలు తాన అంటే తందాన అని అంటున్నాయి. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. హైదరాబాద్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బీజేపీ - బీఆర్‌ఎస్ పార్టీల నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఆర్‌పి పట్నాయక్ కుమారుడిపై దాడి

**కొట్టడంతో పాటు..చెవి కొరికిన సీనియర్**
**రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** తన కుమారుడు వైష్ణవ్‌పై కళాశాలలో సీనియర్ విద్యార్థి దాడి చేయడంపై ప్రముఖ సంగీత, సినీ దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ గురువారం రాత్రి రాయదుర్గం పోలీసులను ఆశ్రయించారు. సీనియర్ విద్యార్థులు తరచూ ర్యాగింగ్ చేస్తూ దాడి చేస్తున్నారంటూ ఆయన ఫిర్యాదు చేశారు. ఓ ప్రైవేటు కళాశాలలో వైష్ణవ్ ఎంబీఏ చదువుతున్నాడని, కళాశాల బస్సులో ఇంటికి వస్తున్న సమయంలో సీనియర్ విద్యార్థి శ్యామ్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని పోలీసులకు ఆర్పీ తెలిపారు. తీవ్రంగా కొట్టి చెవి కొరికినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనను కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని పట్నాయక్ చెప్పారు. అందుకే పోలీసులను ఆశ్రయించినట్లు వెల్లడించారు. దాడి జరగడంతో వైష్ణవ్ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నట్లు ఆయన తెలిపారు. ఆర్పీ పట్నాయక్ ఫిర్యాదు స్వీకరించిన రాయదుర్గం పోలీసులు.. నిందితుడు శ్యామ్‌పై కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. కాగా, ఆర్పీ పట్నాయక్ విషయానికి వస్తే.. ఒకప్పుడు టాప్ సంగీత దర్శకుడిగా దూసుకెళ్లిన ఆర్పీ పట్నాయక్ ఆ తర్వాత కొంతకాలం దర్శకుడిగానూ ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం దర్శకుడిగానూ, సంగీత దర్శకుడిగానూ ఆయన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అలాగే హీరోగానూ కొన్ని మెమరబుల్ సినిమాల్లో ఆయన నటించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

4 శనివారం
28 సెప్టెంబర్ 2024

# జగన్ పర్యటనను అడ్డుకోవద్దని ఎన్డీఏ నిర్ణయం

**శాంతియుతంగా నిరసన తెలపనున్న కార్యకర్తలు**

**తిరుపతి,సెప్టెంబర్ 27:** మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమల పర్యటనను అడ్డుకోవద్దని ఎన్డీయే కూటమి నేతలు నిర్ణయించారు. తిరుపతిలో శుక్రవారం సమావేశమైన ఎన్డీయే కూటమి నేతలు.. జగన్ వెళ్లే దారిలో శాంతియుతంగా నిరసన తెలపాలని నిర్ణయించుకున్నారు. శ్రీవారి లడ్డూ కల్తీకి జగనే కారణమని ఈ నిరసన చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. ఒకవేళ వైసీపీ రాజకీయ బల ప్రదర్శనకు దిగితే మాత్రం దీటుగా సమాధానం చెప్పాలని ప్లాన్ చేసుకున్నారు. గత ప్రభుత్వం తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసిందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. జగన్ తిరుమల రాకను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునే అర్హత జగన్‌కు లేదని తెలిపారు. జగన్ కూడా డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఇందిరాగాంధీ, అబ్దుల్ కలామ్ డిక్లరేషన్ ఇచ్చారని గుర్తుచేశారు. జగన్ పర్యటనను నిరసిస్తూ ప్లకార్డులతో శాంతియుతంగా నిరసన తెలుపుతామని ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రధాన కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్లలో ఆలయాలను అపవిత్రం చేశారని విమర్శించారు.

# తిరుమల నిబంధనల్ని పాటించాల్సిందే

**ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు పోస్ట్**

**అమరావతి,సెప్టెంబర్ 27 :** తిరుమల శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ తితిదే నిబంధనలు పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు, ఆచారాలకు భిన్నంగా ఏ ఒక్కరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్లాది మంది హిందువులకు అతిపెద్ద పుణ్యక్షేత్రం. ఈ దివ్యక్షేత్రం ఏపీలో ఉండటం మనందరి అదృష్టం. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్టలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని ఆరాధిస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలు, ఆగమశాస్త్ర ఆచారాలను, తితిదే నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నా. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా వ్య వహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని ట్వీట్ చేశారు.




# మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఆమోదం తీసుకోండి

**తరవాతే కూల్చివేతలపై దృష్టి పెట్టండి**
**బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** మూసీ పరివాహక ప్రాంతంలో ప్రజల ఆమోదం తీసుకున్న తర్వాతనే ప్రక్షాళన చేపట్టాలి.. లేదు మేం బలవంతం చేస్తాం అంటే మాత్రం హైదరాబాద్ మరో అగ్నిగోళం అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న వారి వెంట కేసీఆర్ ఉన్నాడు.. మీరు ఎవరూ భయపడొద్దు.. బీఆర్ఎస్ పార్టీ వాళ్ల తరపున పోరాడుతుందని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూసీ నదిపై ఆదిత్య నిర్మాణ సంస్థ నిర్మాణాలు చేస్తుంటే వాటిని ఆపకుండా, పేదలు.. సామాన్యులు ఉండే హైదర్‌షాకోట్ విలేజ్‌లో అధికారులు ఇండ్లకు మార్కింగ్ చేయడం జరిగింది. ఆదిత్య నిర్మాణ సంస్థ ప్రభుత్వ పెద్దల చేతులు తడిపింది అందుకే వారిని వదిలేశారు? చేతులు తడపని పేదల ఇండ్లపై హైడ్రాను వాడుతున్నారు. 2022లో ఆదిత్య నిర్మాణ సంస్థకి మా బీఆర్ఎస్ ప్రభుత్వమే పర్మిషన్ ఇచ్చింది, కానీ తర్వాత ఆ పర్మిషన్‌ని నిలుపుదల చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి ఆదిత్య నిర్మాణ సంస్థకు అక్కడ బిల్డింగ్ కట్టుకునేందుకు పర్మిషన్ ఇచ్చారని కార్తీక్ రెడ్డి తెలిపారు. 2400 కిలోమీటర్ల పొడవున్న నమామి గంగే ప్రాజెక్టుకి అయిన ఖర్చు రూ.40 వేల కోట్లు. అయితే గండిపేట నుంచి నాగోల్ వరకు 55 కిలోమీటర్లు విస్తీర్ణం కలిగి ఉన్న మూసీ నది సుందరీకరణకు అవుతున్న ఖర్చు రూ. లక్షా 50 వేల కోట్లు. ఇక మూసీ నది డీపీఆర్ కోసం రూ.1500 కోట్లు ఖర్చు చేయబోతుంది ఈ ప్రభుత్వం.. ప్రపంచంలో ఎక్కడైనా చూస్తామా డీపీఆర్ కోసం ఇంత ఖర్చు పెట్టడం..? అని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. మూసీ సుందరీకరణ అనేది లక్షా అరవై వేల కోట్ల రూపాయల కుంభకోణం. ఆనాడు బీఆర్ఎస్ హయాంలో మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.16,000 కోట్లు. కానీ నేడు అదే మూసీ సుందరీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,50,000 కోట్ల వ్యయం పెంచింది.. ఇది పెద్ద కుంభకోణం అని పటోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు.

# తిరుపతి లడ్డుపై కేంద్రం సీరియస్: అర్వింద్

**నిజామాబాద్, సెప్టెంబర్ 27 :** తిరుపతి లడ్డు వివాదంపై కేంద్రం సీరియస్‌గా ఉందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. లడ్డు మాత్రమే కాదు భక్తులు ఇబ్బందిపడ్డారన్నారు. సనాతన ధర్మ స్థాపన కోసం గతంలోనే బోర్డు ఏర్పాటు కావాల్సిందన్నారు. హిందూ సమాజాన్ని ఐక్యతను దెబ్బ తీసే కుట్ర జరుగుతోంది.. తిరుపతి లడ్డూ కల్తీ పై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం బీజేపీనే అన్నారు బీజేపీ ఎంపీ అర్వింద్. కష్టపడి పనిచేస్తే వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని చెప్పారు. బీఆర్ఎస్ కు కుక్క కూడా ఓటేయదన్నారు అర్వింద్. హైడ్రా కూల్చివేతలు సెలెక్టివ్ గా కాకుండా సెక్యులర్ గా ఉండాలన్నారు. కులం, మతం, ప్రాంతం వంటి బేధాలు చూడొద్దని అన్నారు. హైడ్రాను జిల్లాలకు విస్తరించాలన్నారు. వరి కోతలు మొదలు కాకముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

# జగన్ రాకుండా అడ్డుకోలేరు

- డిక్లరేషన్ కోరే హక్కు టిటిడికి లేదు
- గతంలో లేని డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకు
- జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన అవసరం లేదు
- టిటిడి మాజీ ఛైర్మన్ భూమన మండిపాటు

**తిరుపతి,సెప్టెంబర్27(ఆర్ఎన్ఎ):** జగన్‌ను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. డిక్లరేషన్ అడిగితే ఈ ప్రభుత్వ పతనం ఖాయమనిహెచ్చరించారు. జగన్

డిక్లరేషన్ ఇవ్వకపోతే దర్శనానికి అనుమతి లేదనే హక్కు టీటీడీకి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా శ్రీవారిని దర్శించుకోవచ్చని సనాతన ధర్మం చెబుతోందని తెలిపారు. అలాంటిది ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పట్టు వస్త్రాలు సమర్పించిన జగన్‌ను డిక్లరేషన్ అడగడం దారుణమని విమర్శించారు. జగన్ డిక్లరేషన్‌పై ఇంత రాద్ధాంతం జరిగినా చంద్రబాబు మాట్లాడటం లేదని భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. డిక్లరేషన్ వెనుక రాజకీయ కుట్ర ఉందని తెలిపారు. ప్రభుత్వం ఎంత నిర్బంధిస్తే అంత పైకి లేస్తామని హెచ్చరిం చారు. చంద్రబాబు పాశవిక విధానాలను వ్యతిరేకిస్తూనే ఉంటామని భూమన తెలిపారు. చంద్రబాబు వెయ్యి నాలుకల ధోరణిని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. వైఎస్ జగన్ తిరుమల పర్యటన ఆసక్తి రేపుతోన్న వేళ.. టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసలు వైఎస్ జగన్ ను డిక్లరేషన్ అడిగే హక్కు టీటీడీకి లేదన్నారు. ఐదుసార్లు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన వ్యక్తిని ఎలా అడిగుతారు డిక్లరేషన్ అని నిలదీశారు.. టీటీడీ డిక్లరేషన్ అడిగితే ఈ ప్రభుత్వం పతనం ప్రారంభం అయినట్లే అవుతుందన్నారు.. ఇక, సోనియా గాంధీ డిక్లరేషన్ పెట్టలేదు.. దానికి సాక్షం నేనే అన్నారు.. తిరుమలకు నడిచివెళ్లే అడిగే అధికారం కూడా టీటీడీకి లేదన్నారు.. కానీ, వైఎస్ జగన్ కాలినడకన తిరుమల వెళ్తారని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు.. ఒక భక్తుడిగా వెంకన్న క్షేత్రానికి జగన్ వస్తున్నారు.. దర్శినానికి వస్తుంటే అడుగు అడుగునా ఆటంకం సృష్టిస్తున్నారు.. చంద్రబాబు చెప్పినట్లు పోలీసులు మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులను హౌస్ అరెస్ట్ చేశారు.. నగర వైసీపీ నేతలను, కార్యకర్తలు బెదిరిస్తున్నారు.. భయభ్రాంతులకు గురి చేస్తూ నోటీసులు ఇచ్చారు.. అసలు జగన్ అంటే ఎందుకు చంద్రబాబుకు భయం అని ప్రశ్నించారు.. భగవంతుని పట్ల అంతంతమాత్రమే నమ్మకం ఉన్న సూడో మనుషులు.. జగన్ డిక్లరేషన్ ఇవ్వాలని చెబుతున్నారని భూమన దుయ్యబట్టారు.. హిందూ ధర్మానికి విరుద్ధంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారు. ఐదు సార్లు సీఎం హోదాలో స్వామివారికి పట్టు వస్త్రాలు జగన్ సమర్పించారని గుర్తుచేశారు.. లడ్డూ ఘటనలో డిఫెన్స్‌లో పడిపోయి ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు.. పూజలు కూడా చేయకుండా ఇంటిలోనే ఉండాలని వైసీపీ నేతలను అడ్డుకుంటున్నారు. వైసీపీ నేతలు పూజలు కూడా చేయకూడదా? ఎందుకు మీకు అంతా భయం..? అని నిలదీశారు.. 40 శాతం ఓట్లు సాధించిన జగన్ వెంటా ఎవరు లేరని చెప్పడానికి కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.. అది జరగని పని.. వ్యక్తిగత రాజకీయాల్లోకి దేవుడిని తీసుకుని రాకండి. చంద్రబాబు ఒకటి చేబితే.. పవన్ కల్యాణ్ మరొకటి చెబుతాడు.. హైందవ ధర్మాన్ని పవన్ ఒక్కడే కాపాడేవాడిలా మాట్లాడుతున్నాడు అంటూ ఎద్దేవా చేశారు..వైఎస్ జగన్ తిరుమల వస్తుంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ సన్నాయి నొక్కులు నోక్కుతున్నాడు.. మేమే హిందువులు అన్నట్లుగా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని భూమన అన్నారు. సనాతన ధర్మం పై మాకు విశ్వాసం ఉంది? చంద్రబాబు స్వయంగా జగన్ రావాలని ఆహ్వానం పంపాలి. జగన్ ను అడ్డుకుంటే సనాతన ధర్మాన్ని వ్యతిరేకించినట్లే.. దీని వెనుక రాజకీయ కుట్ర ఉందన్నారు.. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన జగన్ స్వామివారిని దర్శనం చేసుకునే వెళ్తారని స్పష్టం చేశారు.. చంద్రబాబు సైలెంట్ గా ఉండి మిత్ర పక్షాలను, పోలీసులను రెచ్చగొడుతున్నారు. నిన్నటి వరకు లడ్డూతో డైవర్షన్ పాలిటిక్స్ చేశారు.. లడ్డూలో పస తగ్గడంతో ఇప్పుడు డిక్లరేషన్ అంటూ మొదలెట్టారు అంటూ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు..

# శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరద

**ప్రాజెక్టు 22 వరద గేట్ల ఎత్తివేత**




**నిజామాబాద్, సెప్టెంబర్ 27 :** శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ నుంచి భారీ వరద నీరు వచ్చి చేరుతోంది. ఇన్‌ఫ్లో 1.09 లక్షల క్యూసెక్కులకు చేరుకుంది. దీంతో ప్రాజెక్టు 22 వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి 82వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాకతీయ కాలువకు 6800 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి 1200 క్యూసెక్కులు విడుదల చేయడంతో జల విద్యుత్ కేంద్రంలోని నాలుగు టర్భయిన్ల ద్వారా 36.40 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని జెన్ కో డీఈ శ్రీనివాస్ తెలిపారు. వరద కాలువ హెడ్ రెగ్యులేటర్ ద్వారా దిగువ ఎల్ఎండీకి 19 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. మంజీర, గోదావరి నదులు మళ్లీ ఉప్పొంగాయి. మహారాష్ట్ర, కర్ణాటకలో రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తడంతో మిగులు జలాలను దిగువకు వదులుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు 16 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో బోధన్ మండలం సాలూర వద్ద పాత వంతెనను ఆనుకుని మంజీరా నది ప్రవహిస్తున్నది. కందకుర్తి త్రివేణి సంగమ క్షేత్రం వద్ద హరిద్రా, మంజీరా నుంచి వస్తున్న వరదతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. నదిలోని పురాతన శివాలయం పూర్తిగా నీట మునిగింది. ఈ వరద శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు చేరుతుండడంతో నీటిని దిగువకు వదులుతున్నారు. గురువారం 1.09 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో 22 గేట్లను ఎత్తి మిగులు జలాలను దిగువ గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటిమట్టం (1091 అడుగులు/80.5 టీఎంసీలు)తో తొణికిసలాడుతున్నది. మరోవైపు, పోచారం ప్రాజెక్టు నుంచి వరదనీరు పొంగిపొర్లుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి 500క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నదని ప్రాజెక్టు డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల నిలిపివేశామన్నారు.

# కొండా లక్ష్మణ్‌కు ఘనంగా నివాళి



**హైదరాబాద్,సెప్టెంబర్ 27 :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పలువురు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించచారు. చిత్రంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్, మైనంపల్లి రోహిత్, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి ఉన్నారు. ఇదిలావుంటే ఆచార్యకు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్ తదితరులు నివాళి అర్పించారు. తొలిదశ ఉద్యమంలో ఆయనది కీలక భూమికి అని కొనియాడారు.

**వరంగల్ భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఉత్సవాలను ఏటా ఘనంగా నిర్వహిస్తారు. దీంతో భారీగా ఏర్పాట్లు చేశారు. ఈక్రమంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానం చైర్మన్ శేషు, ఈవో శేషుభారతి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ భద్రకాళీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానాన్ని అందజేసారు. ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.**





# లడ్డూ కల్తీలో బాధ్యులు మూల్యం చెల్లించుకోవాల్సిందే

**హిందూమతాన్ని కించపర్చడం సెక్యులరిజమా**
**ఎక్స్ వేదికగా నటి ఖుష్బూ పోస్ట్**

**చెన్నై,సెప్టెంబర్ 27:** దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోన్న లడ్డూ వివాదంపై నటి ఖుష్బూ స్పందించారు. ఎక్స్ వేదికగా ఆమె పోస్ట్ పెట్టారు. బాధ్యులు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే నన్నారు. 'తిరుమల లడ్డూ గురించి చాలామంది మాట్లాడుకుంటున్నారు. హిందూ మతాన్ని లక్ష్యంగా చేసుకున్నప్పుడు మనల్ని సైలెంట్‌గా ఉండమంటే ఎలా? ఇతర మతాల విషయంలోనూ ఇలానే వ్యవహరిస్తారా? అలాంటి ఆలోచన చేయాలంటేనే చాలామందికి వెన్నులో వణుకు పుడుతుంది. లౌకికవాదం అంటే ప్రతీ మతాన్ని గౌరవించడం. అంతేగానీ పక్షపాతంతో వ్యవహరించొద్దు. నేను హిందూ మతంలో పుట్టకపోయినా.. ఈ మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నాను. నాకు అన్ని మతాలు సమానమే. హిందూ మతాన్ని అవమానించొద్దు.. చులకనగా మాట్లాడొద్దు. దాన్ని అగౌరవపరిస్తే సహించొద్దు. తిరుమల లడ్డూలు కల్తీ చేయడమంటే కోట్లాది మంది ప్రజల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతీయడమే. బాధ్యులు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే. వేంకటేశ్వరస్వామి చూస్తున్నాడు' అని ఖుష్బూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ విషయంలో రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోస్టులు పెడుతున్నారు. ఈనేపథ్యంలో ఖుష్బూ కూడా తన అభిప్రాయాన్ని తెలియచేశారు.



# చెస్ క్రీడాకరులలకు సిఎం అభినందన

**అర్జున్, హారికలకు 25లక్షల చొప్పన నజరానా**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెస్ ఒలంపియాడ్ లో స్వర్ణపథకం సాధించిన తెలంగాణ ఆటగాళ్లు మర్యాదపూర్వకంగా కలిసారు. చెస్ ఒలంపియాడ్‌లో స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లను సిఎం రేవంత్ అభినందించారు. వారికి 25 లక్షల చొప్పున నగదు బహుమతనిని ప్రకటించారు. భారతదేశం తరపున మొదటిసారి స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లు అర్జున్ (హన్మకొండ), ద్రోణవల్లి హారిక (ఖమ్మం). ఇద్దరు ఆటగాళ్లకు చెరో రూ.25లక్షలు నగదు ప్రోత్సాహకం ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని అభినందించారు. సెప్టెంబర్ 10 నుంచి 23 వరకు బుడాపెస్ట్, హంగరీలో జరిగిన చెస్ ఒలంపియాడ్‌లో వీరు స్వర్ణపతకాలు సాధించారు.

# సిఎం పర్యటనల కోసం అడ్వాన్స్ టీమ్‌ల ఏర్పాటు

**అమరావతి, సెప్టెంబర్ 27 :** రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి పర్యటనల ముందస్తు ఏర్పాట్ల కోసం రెండు అడ్వాన్స్ టీంలను నియమించారు. ఒక్కో టీంలో ఆరుగురు అధికారులు సభ్యులుగా ఉంటారు. రెవెన్యూ, పోలీస్, సమాచార, ప్రణాళికా శాఖలకు చెందిన అధికారులతో ఈ టీంల నియామకం జరిగింది. అడ్వాన్స్ టీం-1లో వేణుగోపాల్, రాజశేఖర్, రాంబాబు, రమణ, శాంతారావు, సూర్యచంద్రరావు, అడ్వాన్స్ టీం-2లో కృష్ణమూర్తి, శివరాం ప్రసాద్, రాజు, శ్రీనివాసరావు, మల్లిఖార్జున రావు, నాగరాజాలను నియమించారు. ఈ టీంలు ఏం చేయాలనే దానిపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఆయా జిల్లాల్లో సీఎం పర్యటనలకు 24 గంటల ముందు ఈ బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లనున్నాయి.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
28 సెప్టెంబర్ 2024




## సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజానావ, నేరడిగొండ:** ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సభ్యులను ఆ సంఘం చైర్మన్ సాబ్లె కిషోర్ సింగ్‌కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో సంఘం వార్షిక బడ్జెట్, ఖర్చులతోపాటు లావాదేవీలు, స్వల్ప, దీర్ఘ కాలిక రుణాల వసూలు తదితర అంశాలపై చర్చించారు. సంఘం అభివృద్ధికి పలు తీర్మానాలు చేశారు. పలు సమస్యలు సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సంఘం బలోపేతానికి సహకారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కలాలి వెంకట రమణ, సీఈవో నాగభూషణ్, డైరెక్టర్లు వసంత్ రావ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేను కూడా ప్రభుత్వ బడిలోనే చదివినా!



- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్
- రూ. 5 లక్షలతో కేజీబీవీలో ప్రహరీకి భూమిపూజ

**ప్రజానావ, నేరడిగొండ(బోథ్):** 'నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న బిడ్డను, హాస్టల్‌లో చదివి ఎమ్మెల్యే అయ్యా' అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలోని కేజీబీవి, మోడల్ పాఠశాలలను ఎమ్మెల్యే సందర్శించారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే కు విద్యార్థినులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంట గదిని పరిశీలించారు. విద్యార్థిలకు అడిగి నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా కేజీబీవి పాఠశాలలో రూ.5 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. తరగతి గదుల్లో తిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో గల సమస్యలను వసతుల గురించి తెలుసుకున్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చినా, తొందరగా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలకు చేరుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి




**ప్రజానావ, మందమర్రి:** మండలంలోని సారంగపల్లి గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ పొలంలో మోటర్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చు కోవాలని సూచించారు. తద్వారా మోటర్లు త్వరగా కాలిపోవని విద్యుత్ అధికారి ఏడీఈ రాజశేఖర్ సూచించారు. రైతులు విద్యుదాఘాతానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కెపాసిటర్లు ఎలా మార్చాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ జై కృష్ణ, లైన్ ఇన్‌స్పెక్టర్‌చంద్రమౌళి, లైన్‌మెన్లు శంకర్, రవీందర్, సతీష్ సారంగపెల్లి మాజీ సర్పంచ్ ఫిరోజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల జోనల్ గేమ్స్



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల జోనల్ గేమ్స్ మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థులకు ఇదివరకే వారి వారి డివిజనల్ గేమ్స్ ముగించుకున్నారు. అక్టోబర్ 1న జోనల్ గేమ్స్ నిర్వహించనున్నట్లు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి తెలిపారు. మంచిర్యాల జిల్లా, ఆసిఫాబాద్ డివిజనల్, జైనూర్, కాగజ్‌నగర్‌డివిజన్లలో ఎంపికైన క్రీడాకారులందరూ సెప్టెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు ఆసిఫాబాద్ గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డికి రిపోర్ట్ చేయాలని సూచించారు.



## ఇచ్చోడలో ఫైరింజిన్ ప్రారంభం

**ప్రజానావ, ఇచ్చోడ:** ఇచ్చోడ మండల కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో కొత్త ఫైరింజిన్‌ను ఇన్‌చార్జి ఫైర్‌ఆఫీసర్ ఎం అశోక్‌శుక్రవారం ప్రారరంభించారు. ఇచ్చోడ ఫైర్ స్టేషన్ పరిధిలోని ఏడు మండలాలకు ఈ నూతన ఫైర్ ఇంజన్ ద్వారా సేవలందించనున్నట్లు తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు, ప్రకృతి విపత్తు సమయాల్లో ఇచ్చోడ ఫైర్ ఆఫీసర్ నెంబర్ 87126 99215 కు గానీ, ఫైర్ స్టేషన్ 87126 99214కు గానీ కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మేన్యూ దేవేందర్, డీవోపీ ఎం రవి, ఫైర్ మెన్‌లు జీ విజయ్ కుమార్, ఆర్ రణధీర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది కొండా లక్ష్మణ్ బాపూజీనే

- ట్యాంకు బండ్ పై విగ్రహ ప్రతిష్టాపనకు ప్రభుత్వాన్ని నివేదిస్తా
- తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**ప్రజానావ, నేరడిగొండ(బోథ్):** తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది కొండా లక్ష్మణ్ బాపూజీనే అని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. శుక్రవారం బోథ్ మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పద్మశాలి కుల బాంధవుల ఆచార వ్యవహారాల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి, నేతన్నలు అల్లిన వస్త్రంతో సత్కరించి వేదిక పైకి అతిథులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీతో తనకు అవినాభావ సంబంధం ఉందని, భావసారుప్యత కలిగిన వారసుడనని, సామాజిక వెలువేతకు, వెనుకబడిన వర్గాల ఐక్యతే కొండా లక్ష్మణ్ బాపూజీకి మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన స్వాతంత్ర్య కాలం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు ఐదు రకాల ఉద్యమాల్లో పాల్గొని విజయాలు సాధించారని, ఆయన స్పూర్తితోనే చట్టసభలే ప్రజా సమస్యల పరిష్కార కేంద్రాలుగా మార్చాలని, చట్టసభల్లో నాయకులు పదవుల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ఎక్కువగా కృషి చేయాలని పిలుపునిచ్చారన్నారు. చేనేతలకు చిన్న తరహా పరిశ్రమలకు ఉతం ఇచ్చారని, ఇది ఆయన గొప్పతనమని పేర్కొన్నారు. తెలంగాణ గాంధీగా పేరొందిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పేలా ప్రభుత్వానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల కోరికను నివేదిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షురాలు మంచి కంట్లో ఆశమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, లోలపు పోశెట్టి, చట్లా ఉమేష్, మాజీ ఎంపిటిసి షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు మెరుగు భోజన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకత్వం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి గ్రామాల నుంచి వచ్చిన కొండ లక్ష్మణ్ బాపూజీ అభిమానులు, పద్మశాలి సంఘం నాయకులు, బోథ్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**ప్రజానావ, కాగజ్ నగర్ టౌన్ :** కాగజ్ నగర్ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బాపూజీ జయంతిని నిర్వహించారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి ఉద్యోగ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర ఉద్యమం నాటి నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు శాంతియుత ఉద్యమాన్ని నడిపిన మహోన్నతమైన వ్యక్తి అని గాంధీజీని నమ్మి ఆయన మార్గంలో నడిచిన గాంధీవాది బాపూజీ అని అన్నారు. కొమరంభీం జిల్లా వాంకిడి మండలానికి చెందిన వ్యక్తిగా జిల్లాకే వన్నె తెచ్చిన మహాత్ముడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వక్తలు కొనియాడారు. ఆయన మార్గంలో నడిచి హక్కుల సాధన కోసం శాంతియుత పోరాటంతో ముందుకు సాగాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు.



**ప్రజానావ, వాంకిడి (మున్నా ఖాన్):** వాంకిడి మండలం తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వాంకిడి తహసీల్దార్ రియాజ్ అలీ, ఆర్ఐ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గురునులే నారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు చేసిన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, టౌన్ అధ్యక్షుడు అనిల్, కాంగ్రెస్ యువ నాయకుడు దీపక్ ముండే, పెంటు, సీనియర్ నాయకులు జమాల్ పురి సుధాకర్, ఆర్య సంఘ జిల్లా అధ్యక్షుడు బొట్పల్లి జయరాం, మాజీ సింగిల్ విండో చైర్మన్ దాదాజీ, కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి రమేష్, జాబోరే గణేష్ తదితరులు పాల్గొన్నారు






# చరిత్రను భావితరాలకు అందిద్దాం..

## - ఆసిఫాబాద్‌కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ప్రజానావ, ఆసిఫాబాద్:** మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని ఆసిఫాబాద్‌కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) దాసరి వేణు, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, పద్మశాలి, బీసీ, ఇతర సంఘాల నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్పూర్తి ప్రదాత అని అన్నారు. బాపూజీ ఈ ప్రాంత వాసి కావడం సంతోషంగా ఉందని, జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని, బాపూజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి మహనీయుల చరిత్రను స్పూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని అన్నారు. ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, కొమురం భీం వంటి మహనీయులు ఆసిఫాబాద్ ప్రాంతవాసులు కావడం గర్వంగా ఉందని, ప్రజల కోసం సాగించిన పోరాటాలు సదాస్మరణీయమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేశారని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. వాంకిడి మండల కేంద్రంలో బాపూజీ పేరిట స్మృతి వనం, విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, పద్మశాలి సేవా సంఘం నాయకులు రాజయ్య, బీసీ సంఘం నాయకులు రూప్ నార్ రమేష్, పీఏసీఎస్‌అధ్యక్షులు అలీ బిన్ అహ్మద్, ఎమ్మార్పీఎస్‌నాయకులు రేగుంట కేశవరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

6

శనివారం

28 సెప్టెంబర్ 2024


## ఫారెస్ట్ భూమిని ఆక్రమించుకున్న వ్యక్తులపై కేసు

- ఆక్రమణకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కు తరలించిన ఫారెస్ట్ అధికారులు
- అశ్వాపురం రేంజర్ రమేష్ ఆధ్వర్యంలో...

**ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్ట గూడెం బీట్ అశ్వాపురం రేంజ్ ఫారెస్ట్ భూమి ఆక్రమణకు పాల్పడిన జగ్గారం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్‌కు భద్రాచలం సబ్ జైలుకు తరలించిన ఫారెస్ట్ అధికారులు. అశ్వాపురం రేంజర్ రమేష్ మాట్లాడుతూ ఫారెస్ట్ భూములను ఆక్రమించాలని ప్రయత్నించిన జగ్గారం గ్రామానికి చెందిన కంబాల వెంకన్న మరో ఇద్దరిపై అడివి హక్కుల చట్ట ప్రకారం చర్యలు తీసుకొని భద్రాచలం సబ్ జైలుకి పంపించడం జరిగింది. అలాగే ఎవరైనా అడవి సంపదను కొల్లగొట్టాలని భూములు ఆక్రమించాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అశ్వాపురం రేంజర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు వాచర్లు పాల్గొన్నారు...

# పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలి





- సమస్యలపై ఫిర్యాదుకు 9490555533ను సంప్రదించాలి
- మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద

**ప్రజానావ, ఆదిలాబాద్:** ఆదిలాబాద్‌ను పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలని తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. శుక్రవారం కలెక్టర్ రాజర్షి షాతో కలిసి స్థానిక టీటీడీసీలో 7వ రాష్ట్రీయ పోషణ మహ్%-%2024లో భాగంగా రక్తహీనత నివారణ, వృద్ధి పర్యవేక్షణ, కాంప్లమెంటరీ ఫీడింగ్, మెరుగైన పాలన కోసం సాంకేతికతపై మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సంబంధిత అధికారులతో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్తవయస్సులో ఉన్న బాలికలకు ప్రతీ విషయంలో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నెలసరి సమయంలో వచ్చే అనారోగ్య సమస్యలు, గుడ్ టచ్ బ్యాడ్ టాచ్, తదితర వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలని, అందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారం గర్భిణులు, బాలింతలు, పిల్లలు తీసుకునేలా చూసి రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలని అన్నారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా కమిషన్ టోల్ ఫ్రీ నెంబర్ 9490555533 ను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా కమిషన్ నెంబర్ ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేయాలని అన్నారు. అంతకుముందు పోషకాలతో చేసిన వంటలను పరిశీలించారు. ఈ సమావేశంలో మహిళా కమిషన్ మెంబర్ ఈశ్వరి బాయి, సెక్రటరీ సుభద్ర, డీడబ్ల్యూవో సబితా, పీడీ మేప్మ మమత, డిప్యూటీ సీఈఓ కలంద, రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, ఏసీడీపీఓ మిల్కా తదితరులు పాల్గొన్నారు.




## మిషన్‌భగీరథ నీళ్లపై అవగాహన కల్పించాలి

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ప్రజానావ, ఉట్నూర్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మిషన్‌భగీరథ మంచినీళ్ల వినియోగంపై అవగాహన కల్పించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. మనిషికి అనేక వ్యాధులు కలుషిత నీటి వల్ల సంక్రమిస్తాయన్నారు. శుద్ధ జలంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గ్రామాల్లో సరైన రీతిలో నీటిని అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మిషన్ భగీరథ నీటి ద్వారా కలిగే లాభాలను ప్రతి ఇంటికి చేర వేసేలా గ్రామ మంచినీటి సహాయకులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రజలు మిషన్ భగీరథ నీటిపై ఉన్న అపోహలను తొలగించుకోవాలన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు, బోరింగుల్లో నీటిని ప్రతిరోజు టెస్ట్ చేయించాలని సూచించారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకోరావాలని, ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**ప్రజానావ, ఆదిలాబాద్:** విద్యార్థినులు ఉత్తమ విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినులతో ముచ్చటిస్తూ పాఠశాల అధ్యాపకుల ప్రవర్తన, బోధనా విధానం, వసతి గృహంలో కల్పిస్తున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ రూమ్ లు, వంటశాల, టాయిలెట్స్ ను పరిశీలించారు. బాలికలు, మహిళలకు సమస్యలు వస్తే మహిళా కమిషన్ దృష్టికి ఎలా తీసుకురావాలో అవగాహన కల్పించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్న ఉపాధ్యాయులను చైర్ పర్సన్ శారద అభినందించారు. సమస్యలపై ఫిర్యాదు చేయడం కోసం మహిళా కమిషన్ టోల్ ఫ్రీ నెంబర్ 9490555533ను విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న నేరెళ్ల శారద, ఆత్రం సుగుణక్క

**ప్రజానావ, ఇంద్రవెల్లి:** ఆదివాసీల ఆరాధ్యదైవం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద సందర్శించారు. కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్ చార్జి ఆత్రం సుగుణక్కతో కలిసి నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి విపత్తులు, కరువులు సంభవించకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, అందరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నాగోబా దేవతను కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి, ఆదివాసీ పెద్దలు వారికి శాలువాతో సన్మానించి, ఆలయ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి, బోథ్‌నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పెన్‌-గంగా గెస్ట్ హౌస్ లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదాను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.





## జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్**

**ప్రజానావ, ఉట్నూర్:** గిరిజన పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలోను రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కేబీ కాంప్లెక్స్ లో గల క్రీడా మైదానంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ముందుగా క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తాతో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక క్రీడాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడలకు బడ్జెట్‌లో 325 కోట్లు కేటాయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని చెప్పారు. ఈ ఏడాది అక్టోబర్ లో పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలల క్రీడల నిర్వహణకు ఎస్జీఎఫ్‌క్రీడల నిర్వహణకు నిధులు కేటాయించామని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాల గ్రాండ్లలోనూ క్రీడలకు ప్రతి పాఠశాలకు రూ.25 వేలు పెంచిన ఘనత తమ ప్రభుత్వాన్నిదని తెలిపారు.

## నాణ్యమైన విద్య, వసతులు కల్పించాలి

**ప్రజానావ, నేరడిగొండ:** కేజీబీవి పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని తహసీల్దార్ ఎంఎ కలీం సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, పరిసరాలు, సరుకుల నిలువ తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మెను ప్రకారం, రుచికరమైన భోజనం అందించాలని అన్నారు. మెరుగైన వసతులు, క్రమ శిక్షణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. అయన వెంట ఆర్ ఐ నాగోరావ్, ఎస్ఓ రజిత తదితరులు ఉన్నారు.



## మందమర్రి స్థానిక సంస్థల ఎన్నికల జేఏసీ ఎన్నిక



**ప్రజానావ, మందమర్రి:** మందమర్రి స్థానిక సంస్థల ఎన్నికల జేఏసీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడికందుల రమేష్, ప్రధాన కార్యదర్శి మేసినేని అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎండీ ముజాహిద్, మాయా శ్రీనివాస్ యాదవ్, పెద్ది భార్గవ్, ట్రెజరర్ గా రామచంద్ర తిరుపతి, పాలమాకుల భీంసేన్,లీగల్ సెల్ కస్తూరి శ్రీనాథ్ చారి, గంట రాకేష్, సహాయ కార్యదర్శిలు బత్తుల శ్రీనివాస్, సిద్దని రాజేష్, దేవులపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వడ్డేపల్లి సాయి కృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ చాలాకాలంగా స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధి కుంటు పడిందని, ఎన్నికలతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు అయ్యేంతవరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని, ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటామని, ఈ పోరాటంలో భాగంగా కార్యాచరణ ప్రకటిస్తామని, అందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుకున్నారు.

## మోడల్ డిగ్రీ కాలేజ్ సమస్యలను పరిష్కరించాలి

**ప్రజానావ, వాంకిడి:** వాంకిడి మండలం బెండర గ్రామ సమీపంలోని మోడల్ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ వాంకిడి మండల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మోడల్‌డిగ్రీ కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాలేజీ ప్రారంభించి నాలుగేండ్లు గడుస్తున్నా, కాలేజీలో ఎక్కడి సమస్యలు అక్కడే రాజ్యమేలుతున్నాయన్నారు. అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. కాలేజీకి రోడ్డు సౌకర్యంగానీ, తాగునీరు వసతి గానీ లేదన్నారు. క్రీడల కోసం మైదానం కూడా లేదన్నారు. కలెక్టర్ కూడా కాలేజీనిక పట్టించుకోవడం లేదని చెప్పారు. కాలేజీ సమస్యలను అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. మోడల్ డిగ్రీ కళాశాలపై ఎందుకు ఇంత వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. అదే విధంగా 364 రహదారి జాతీయ రహదారి పూర్తయినా, కళాశాల ముందు బస్ స్టాప్ కూడా చేపట్టలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి, కాలేజీలో రాజ్యమేలుతున్న సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని డీవైఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.



## ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన సన్మానం

**ప్రజానావ, నేరడిగొండ:** బోథ్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను శుక్రవారం నేరడిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఏలేటి అశ్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తమరు చేపట్టిన ప్రజాయాత్ర మన కాంగ్రెస్ పార్టీ కి బోథ్ నియోజకవర్గంలో మంచి బలాన్ని ఇచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఇలానే పార్టీ కోసం కార్యకర్తలతో కలిసి కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, పీఏసీఎస్‌డైరెక్టర్లు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
28 సెప్టెంబర్ 2024




# సంపూర్ణ పారిశుధ్యానికి కృషి చేయాలి

- ఆదిలాబాద్‌కలెక్టర్ రాజర్షిషా
- అంకోలి అంగన్‌వాడీలో చిన్నారులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

**ప్రజానావ, ఆదిలాబాద్:** ప్రతి ఒక్కరూ సంపూర్ణ పారిశుధ్యానికి కృషి చేయాలని ఆదిలాబాద్‌కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే%-%డ్రైడే సందర్భంగా కలెక్టర్ ఆంకోలి గ్రామాన్ని సందర్శించారు. పరిసరాల పరిశుభ్రత, అంగన్‌వాడీ నిర్వహణ, తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. ఇంటి పరిసరాల్లో ఉన్న కుండీలు, డ్రమ్ములు, వాడుకలో లేని వస్తువుల్లో ఉండే నీరు వల్ల దోమలు, ఈగలు చేరి అనారోగ్యానికి గురిచేస్తాయని అన్నారు. అటువంటి వాటిలో నీటిని తొలగించాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, ఫైనల్ ఓటరు జాబితాను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో భోజనం చేశారు. 'స్వచ్ఛత హీ సేవా'లో భాగంగా అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటి ఆసుపత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పద్మభూషణ్, డీఆర్డీవో పీడీ సాయన్న, డీఎల్పీవో ఫణీంద్ర, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.



# వయోవృద్ధుల సంక్షేమ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

## ఆసిఫాబాద్‌కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ప్రజానావ, ఆసిఫాబాద్:** వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆసిఫాబాద్‌కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాకథాన్ ర్యాలీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, వయోవృద్ధుల సంక్షేమ, సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సీడీపీవోలు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

ప్రజానావ, ఆదిలాబాద్: జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, ఉపన్యాసాలు నిర్వహించారు. విజేతలను కుంటాల జలపాతం విహారయాత్రకు తీసుకెళ్లగా, యాత్రను కలెక్టర్ రాజర్షి షా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, డీఈవో ప్రణీత, ఏఎస్ఓ శ్రీహరి బాబు తదితరులు పాల్గొన్నారు.






# ఆత్మ రక్షణ నైపుణ్యాలే జీవితకాల మాన, ప్రాణ రక్షణలు

## డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

**ప్రజానావ, కరీంనగర్ :** మృగాళ్లు తిరుగుతున్న నేటి సమాజంలో అమ్మాయిలకు జీవితకాల రక్షణ గొడుగుగా ఆత్మ రక్షణ నైపుణ్యాలు ఉపకరిస్తాయని డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు . శుక్రవారం సత్యగ్రి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆల్ఫోర్స్ మహిళా కళాశాల లియో క్లబ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన "సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ప్రదర్శన" కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా చిన్నారుల నుంచి వయోభార మహిళల వరకు స్త్రీ సమాజం ఎదుర్కొంటున్న అత్యాచార కేసులకు సమాధానంగా ప్రతి యువతి తప్పనిసరిగా సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకొని తనను తానే ధైర్య సాహసాలతో రక్షించుకోవాలని కోరారు. మృగాళ్లు భౌతిక దాడి చేసినపుడు తనను తాను ఎలా రక్షించుకొని ప్రమాదం నుంచి బయట పడాలో లియో క్లబ్బు సభ్యులు ప్రదర్శించి చూపగా విద్యార్థినులు తిరిగి ప్రదర్శించి చూపడం సంతోషదాయకమని పాఠశాల హెచ్ఎం రాజశేఖర్, ఉపాధ్యాయులు గాజుల రవిందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్, పిడీ తదితరులు కూడా పాల్గొన్నారు. అంతకముందు లియో కనక్ నేతృత్వంలో 15 మంది ఆల్ఫోర్స్ మహిళా కళాశాల విద్యార్థినిలు 12 రకాల ఆత్మరక్షణ టెక్నిక్స్ ప్రదర్శించి పాఠశాల విద్యార్థినులకు నేర్పారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం లియో జట్టును ప్రశంసించారు. 120 మంది పాఠశాల 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులు పాల్గొని ఆత్మ రక్షణ పద్ధతులను ప్రయోగ పూర్వకంగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ పక్షాన నిర్వహించిన "పర్యావరణ కాలుష్యం - పరిష్కార మార్గాలు" అనే అంశంలో చిత్ర లేఖన పోటీల్లో విజేతలకు డా బుర్ర మధు-సూదన్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.






# ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్:** ఆసిఫాబాద్ పట్టణం టీఆర్‌నగర్ లోని సిరికొండ కృష్ణమూర్తి ఇంటి పరిసర ప్రాంతంలో పేక ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. పేక ఆడుతున్న షేక్ జావిద్, కడారి శ్రీధర్, జంబోజు మహేష్, పూసల అరుణ్ చారి, అరిగెల రవి, చిలుకూరి మహేష్, సిరికొండ కృష్ణమూర్తిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 14,190 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజానావ, వాంకిడి :** అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వాంకిడి మండలంలో శుక్రవారం జరిగింది. వాంకిడి ఎస్సై ప్రశాంత్ వివరాల ప్రకారం.. వాంకిడి మండల కేంద్రానికి చెందిన హీవ్రే నాందేవ్ (54) అనే వ్యక్తి ఏడాది కాలంగా పక్షవాతం లక్షణాలతో బాధపడుతున్నాడు. దాంతో తీవ్ర మనోవేదనకు గురై, జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వాంకిడి ఎస్సై తెలిపారు.

# కూరగాయల దుకాణాలు తొలగించండి



**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసి ఆరాధ్య దైవం కొమురంభీం విగ్రహం చుట్టూ వెలసిన కూరగాయల దుకాణాలు తొలగించాలని తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో గౌరీ శంకర్, ఎస్సై విక్రం, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం ఆదివాసీ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ ఆరాధ్య దైవం కొమురంభీం విగ్రహం పూర్తిగా కూరగాయల దుకాణాలతో కనబడకుండా ఉన్నదని, రెండు రోజుల్లో దుకాణాలు తొలగించాలని డిమాండ్ చేశారు. స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లుగా ఆదివాసీ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మండల అధ్యక్షులు కోరేత తిరుపతి, గౌరవ అధ్యక్షుడు సిడం సాకారం, సలహాదారులు ఏనుక శంకర్, బెజ్జూర్ మండల సర్ మెడి కొడప శంకర్, కొలవార్ అధ్యక్షులు పెద్దల శంకర్, సిడం గంగారాం, అత్రం మాధవరావు, ప్రచార కార్యదర్శులు సడ్మెక రమేష్, తొర్రెం ప్రశాంత్, జిల్లా ముఖ్య సలహాదారులు పోల్క వెంకటేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు, క్లీనర్లకు లాభాల్లో వాటా ఇవ్వాలి

**ప్రజానావ, రెబ్బెన :** సింగరేణి సంస్థలలో పని చేస్తున్న కోల్ ట్రాన్స్ పోర్ట్ (బొగ్గు రవాణా) కార్మికులైన డ్రైవర్లు, క్లీనర్లతోపాటు అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా లాభాల్లో వాటా రూ. 5 వేలు చెల్లించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా అనంతరం బెల్లంపల్లి ఏరియా జీఎం రాజమల్లుకు కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షుడు అరకిల్ల స్వామి, కార్యదర్శి బీ లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, కోశాధికారి సతీష్, కార్మికులు రాజ్ కుమార్, రమేష్, శ్యామ్ రావు, చంద్రకాంత్, రమేష్, శ్రీనివాస్, గోపాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రజానావ:** రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశనికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నపురకాల వడ్లకు రూ. 500 బోనస్ ప్రకటించిందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ భూసార పరీక్షలు నిర్వహించి వాటికి అనుగుణంగా వంగడాలను అందించాలన్నారు. వడ్ల కొనుగోలు సమయాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తుందని, సహకార సంఘాలు వాణిజ్య బ్యాంకులకు దీటుగా వాటితో పోటీపడుతూ రుణాలు మంజూరు చేస్తుందని రైతులకు పైచేయు ఉండడానికి సహకార సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులు పండించిన పంటలను సగర్వంగా అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించారని పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడేలా జలయజ్ఞంతో సాగునీరు అందించారని గుర్తుచేశారు. మన ప్రాంతంలో నాడు రూ. 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భూమి పూజ చేశారన్నారు. రాష్ట్రంలో త్వరగతిన పూర్తి చేసే ప్రాజెక్టుల్లో కలికోట సూరమ్మ ప్రాజెక్టు చేర్చి మొన్నటి బడ్జెట్లో రూ. 325 కోట్లు నిధులు కేటాయించాలని తెలిపారు. దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేశామని, మీ ఆశీస్సులతో అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 31 వేల కోట్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదింప చేసుకొని జులై 15 న రుణమాఫీ జీవో తీసుకొచ్చామన్నారు. 18న 0 నుంచి 1 లక్ష వరకు ఉన్న రైతులకు, 30న లక్ష యాభై వేల వరకు, ఆగస్టు 15న 2 లక్షల వరకు మీరు ఎన్నుకున్న ఉన్న ప్రభుత్వం రుణమాఫీ చేసిందని గుర్తుచేశారు. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారన్నారు.

### రైతులకు అండగా ఉంటాం

సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ అర్హులైన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ పరిపాలనలో రేషన్ కార్డులో ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు. రుణమాఫీ చేసే విషయంలో రేషన్ కార్డు కుటుంబానికి ప్రామాణికంగా తీసుకున్నప్పుడు రేషన్ కార్డు లేకపోవడంతో కొంత ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఇందులో ఆధార్ కార్డు తప్పుల వలన, బ్యాంకర్లు వివరాలు తప్పుగా పంపడం, రేషన్ కార్డ్ లేకుండా కుటుంబంలో సాంకేతిక లోపం, బ్యాంకర్లు గతంలో తండ్రి పేరు పై ఉంటే తదుపరి తండ్రి విదేశాల్లోకి వెళితే వారి కొడుకు పేరుపై రుణాలు రీ షెడ్యూల్ చేయడం వలన సాంకేతికంగా ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడానికి గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్క రైతు రుణమాఫీ చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. మొన్నటి కొనుగోలు కేంద్రాల సమయంలో గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడాను రైతులు గమనించారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. మొన్నటి బడ్జెట్లో రాజన్న ఆలయానికి 50 కోట్లు కేటాయించిందని, పట్టణంలో రోడ్డు వెడల్పు, బ్రిడ్జ్ ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి కుడి చెరువులో మూల వాగులో మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**సిరిసిల్ల, ప్రజానావ:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దామని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సిరిసిల్ల పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక, ధార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు చేసుకోవడం అభినందనీయమన్నారు. రాబోయే తరానికి ఇబ్బందులు కలిగినప్పుడు ప్రశ్నించే గొంతులులుగా మారాలన్నారు. మూడేండ్ల వయస్సులోనే తల్లిని కోల్పోయి ఉన్నత విద్యను పూర్తి చేసిన ఆయన చదువుతున్న వయస్సు నుంచే ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, ప్రజా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. సహకార సంఘాల గురించి ఆలోచించడమే కాకుండా, చేనేత వస్త్రాలను ప్రచారం చేశారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి, మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆయన స్ఫూర్తితో నడుస్తుందన్నారు. మార్కండేయ దేవాలయ పునః నిర్మాణంలో తన వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.



స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం ఖైరతాబాద్ డివిజన్‌లోని ఇందిరానగర్ కాలనీని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఇందిరా నగర్ కాలనీలో గవర్నర్‌తో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీ. విజయా రెడ్డి, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ అధికారులు పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గవర్నర్ స్వచ్ఛతా హి సేవ ప్రతిజ్ఞ చేయించి స్వచ్ఛత, శుభ్రత, గురించి స్థానిక ప్రజలకు వివరించారు. కాలనీలో ఉన్న రోడ్లు, సీవరేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరిస్తామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అగ్రభాగంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, రాజ్ భవన్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులతో పాటు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

- ఖైరతాబాద్, ప్రజానావ




# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**సిరిసిల్ల, ప్రజానావ:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చిత్రపటానికి అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని, బాపూజీ ఆశయాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు. దేశ స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయన అలుపెరగని పోరాటం చేసి తన జీవితాన్నే అంకితం చేశారని గుర్తుచేశారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని, సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళీకృష్ణ, ఆర్ఐలు మధుకర్, రమేశ్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సై ఆంజనేయులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

**కోనరావుపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మల్యాల ప్రసాద్‌ను గతంలో కోనరావుపేట మండల ఎస్సైగా పనిచేసిన డీ.ఆంజనేయులు కులం పేరుతో దూషించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును గురువారం పోలీసులు నమోదు చేశారు. వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి శుక్రవారం అట్రాసిటీ కేసుపై విచారణ చేశారు. ఆమె వెంట కోనరావుపేట ఇన్‌చార్జి ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి వద్ద శుక్రవారం కామారెడ్డి నుంచి జగిత్యాలకు ఆయిల్ లోడ్ తో వెళ్తున్న వ్యాన్ టైరు పగిలి డివైడర్ ను ఢీకొట్టడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదని స్థానికులు తెలిపారు.

- ఎల్లారెడ్డిపేట, ప్రజానావ

# 17వ పోలీస్ బెటాలియన్‌ను సందర్శించిన అడిషనల్ డీజీపీ



**సిరిసిల్ల, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్‌ను అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ శుక్రవారం సందర్శించారు. అంతకుముందు ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ వసతి గృహంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, కమాండెంట్ శ్రీనివాస్ రావు, అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సార్ధపూర్ వద్ద ఉన్న 17వ బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఫ్యాబ్రికేటెడ్ బ్యారెక్స్, గార్డ్ రూమ్, బెటాలియన్ వెల్ఫేర్ కాంప్లెక్స్ అర్చిని పోలీస్ అధికారులతో కలసి ఆడిషనల్ డీజీపీ సందర్శించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్స్ మరియు కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ పనులను పరిశీలించిన అనంతరం నూతనంగా నిర్మించబోయే దోభి మరియు బార్బర్ రూమ్ లకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ బెటాలియన్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ క్రమ క్రమశిక్షణ కలిగిన ఆర్గనైజేషన్ అని తెలిపారు. బెటాలియన్ అభివృద్ధిలో ఆఫీసర్లు మరియు సిబ్బంది పాత్రహాభినందించదగినదని అన్నారు. తరువాత బెటాలియన్ అధికారులు ,సిబ్బందితోహాసమావేశమయ్యి వారి యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కమాండెంట్ శ్రీనివాస రావు మాట్లాడుతూ అడిషనల్ డీజీపీ సూచించిన అన్నిహాలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సాంబ శివరావు, ఉదయభాస్కర్, రామదాసు, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ప్రమీల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణంలో మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరిలపై కేసులు నమోదు చేసిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా సహించేది లేదని. వారిపై చర్యలు తప్పదని పోలీస్ శాఖ ఈ సందర్భంగా హెచ్చరించింది. పోకిరిలపై తీసుకున్న చర్యలకు పట్టణవాసులు అభినందనలు తెలుపుతున్నారు.

- సిరిసిల్ల, ప్రజానావ



# పద్మశాలి సమాజానికి కాంగ్రెస్ సేవ చేస్తుంది

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాశ్

**సిరిసిల్ల, ప్రజానావ:** పద్మశాలి సమాజానికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి సేవచేస్తుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. సిరిసిల్లలోని శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ సర్కస్ వాళ్ళు వచ్చినట్లు అప్పుడప్పుడు వచ్చి అనవసర మాటలు మాట్లాడుతూ వెళ్తున్నాడని ఇక అలాగే చేస్తే కేటీఆర్ ను సిరిసిల్లలో తిరగనివ్వమని హెచ్చరించారు. అటెండర్ నుంచి ఐఏఎస్ అధికారి వరకు గత ప్రభుత్వంలో నిర్బంధంలో ఉండేవారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో స్వేచ్ఛగా పని చేసుకుంటున్నారన్నారు. కేటీఆర్ దిక్కుమాలిన ప్రభుత్వం అని మాట్లాడం సరైంది కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుతో ప్రణాళికలు తయారు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ చీరలతో పదిమంది సేట్లను బతికించిన ఘనత కేటీఆర్ దేనని విమర్శించారు. కొంతమంది కమీషన్ల కోసం బతుకమ్మ చీరలను సిరిసిల్లకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పై అనవసరంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, ఆ అర్హత కూడా కేటీఆర్ కు లేదన్నారు. సిరిసిల్లకు కొద్ది మాసాల్లోనే నూలు డిపో మంజూరు కానుందని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతన్నలను ఆదుకున్నాడని, మధ్యలో వచ్చిన బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు పాలించి వస్త్ర పరిశ్రమను నాశనం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, వస్త్ర పరిశ్రమను బాగు చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, భీమవరం శ్రీనివాస్ ,ఎల్లే లక్ష్మీనారాయణ, మ్యాన ప్రసాద్, చెన్నమనేని కమలాకర్ రావు, కుడిక్యాల రవి కుమార్, దుబాల వెంకటేశం, స్వర్గం రాజు, గుల్లపల్లి గౌతమ్, బొద్దుల శ్రీనివాస్ ,మార్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జిగా నరేశ్ నాయక్



కోనరావుపేట, ప్రజానావ: లంబడీలా ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జిగా బానోతు నరేశ్ నాయక్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజకుమార్ జాదవ్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరేశ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజ్ కుమార్ జాదవ్, చీఫ్ కోఆర్డినేటర్ రమేశ్ నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. గిరిజన జాతి, గిరిజన సమాజం మన దేశంలోని అత్యంత పూర్వీకుల వారసత్వాన్ని కలిగిన సమాజాల్లో ఒకటని, సాంప్రదాయాలు, జీవన విధానాలు మన సంస్కృతికి విలువైన అంకురాలు ఈ బాధ్యత తీసుకోవడంతో గిరిజన జాతి అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణ, వారి జీవన ప్రమాణాల పెంపు తదితర అంశాలపై మరింత దృష్టి సారించడానికి మంచి అవకాశం దక్కుతుందన్నారు.



## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజానావ, బెజ్జూర్:** పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ గౌరీ శంకర్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్లక్ష్యం చేయకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. దసరా, బతుకమ్మ ఉత్సవాలకు వీధిదీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతిరోజు శానిటేషన్ క్లోరినేషన్ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని, డ్రైవ్ డేపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

### గ్రామీణ మంచినీటి శిక్షణ కార్యక్రమం

బెజ్జూర్ మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అభిలాష్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు మిషన్ భగీరథ మంచినీటి పైపులైన్లు నల్లాల నిర్వహణపై అవగాహన కల్పించారు.



# వరుణుడి ఆటంకం..

# ముందుగానే ముగిసిన ఆట

### తొలి రోజు కేవలం 35 ఓవర్ల ఆట మాత్రమే.. 107 పరుగులు చేసిన బంగ్లాదేశ్

కాన్పూర్ వేదికగా భారత్-బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతుంది. అయితే.. ఈ మ్యాచ్ ముగియాల్సిన సమయం కంటే ముందుగానే ముగిసింది. కారణమేంటంటే.. వర్షం ఆటంకం కలిగించింది. స్టేడియం వర్షం పడి కొంత చిత్తడిగా ఉంటడంతో ఆట ఒక గంట ఆలస్యంగా మొదలైంది. లంచ్ విరామం తర్వాత కొంతసేపు మ్యాచ్ జరిగింది. ఇంతలో మళ్లీ వర్షం పడింది. చాలా సేపటి వరకూ వర్షం తగ్గకపోవడంతో తొలి రోజును ఆటను అంపైర్లు ముగించారు. తొలి రోజు కేవలం 35 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. మ్యాచ్ ముగిసే సమయానికి బంగ్లా స్కోరు 107/3 ఉంది. టాస్ గెలిచిన భారత్ మొదట బౌలింగ్ ఎంచుకోగా.. బంగ్లాదేశ్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు షద్మాన్ ఇస్లామ్ (24), జాకీర్ హసన్ డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ నజ్ముల్ శాంటో (31) పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. ప్రస్తుతం క్రీజులో మొమినుల్ హక్ (40లి), ముష్ఫిఖర్ రహీం (6లి) ఉన్నారు. భారత్ బౌలర్లలో ఆకాశ్ దీప్ 2 వికెట్లు పడగొట్టగా.. అశ్విన్‌కు ఒక వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా స్పిన్నర్ అశ్విన్ సరికొత్త రికార్డు సాధించాడు. ఆసియాలో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత్ బౌలర్‌గా నిలిచాడు. అనిల్ కుంబ్లే రికార్డును బ్రేక్ చేశాడు. అనిల్ కుంబ్లే 419 వికెట్లు తీయగా.. తాజాగా వికెట్ సాధించడంతో అశ్విన్ 420 వికెట్లు సాధించాడు. ఆసియాలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అశ్విన్ రెండో స్థానంలో ఉన్నాడు. మొదటి స్థానంలో ముత్తయ్య మురళీ ధరన్ (612) వికెట్లు తీశాడు. కాగా టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఎంత స్మార్ట్ అనేది తెలిసిందే. బ్యాట్ పట్టుకొని క్రీజులోకి దిగితే భారీ బౌండరీలు, సిక్సులతో అపోజిషన్ టీమ్? బౌలర్లను వణికిస్తాడు. అదే వికెట్ల వెనుక ఉన్నాడా.. క్యాచ్?లు, స్టంపింగ్?లు, రనౌట్?లు చేస్తూ బ్యాటర్లకు దడ పుట్టిస్తుంటాడు. అవసరమైనప్పుడు బౌలర్లకు సలహాలు, సూచనలు ఇస్తుంటాడు. బ్యాటర్లను బోల్తా కొట్టించడంలో అతడు సిద్ధహస్తుడు. అలాంటోడు మరోమారు మాస్టర్? ప్లాన్ వేసి ఓ బ్యాటర్?ను పెవిలియన్?కు పంపించాడు. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్?తో కలసి బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హసన్ షంటో పనిపట్టాడు పంత్. వీళ్లు కొట్టిన దెబ్బకు ప్రత్యర్థి జట్టు సారథి బిత్తరపోయాడు. అసలేం జరిగిందో వివరంగా తెలుసుకుందాం.. భారత్-బంగ్లాదేశ్మధ్య జరుగుతున్న రెండో టెస్ట్? తొలి రోజు ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఈ మ్యాచ్?లో టాస్ నెగ్గిన రోహిత్ శర్మ అపోజిషన్ టీమ్?ను బ్యాటింగ్?కు ఆహ్వానించాడు. అయితే ఆ జట్టుకు ఆరంభంలోనే వరుస షాక్?లు తగిలాయి. పేసర్ ఆకాశ్?దీప్ భీకరంగా బౌలింగ్ చేయడంతో 29 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది బంగ్లా. ఈ దశలో క్రీజులోకి వచ్చిన ఆ జట్టు సారథి నజ్ముల్ షంటో (31) బాగానే ఆడాడు. వరుస బౌండరీలతో భారత్?పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్?లో మోమినుల్ హక్ (40 నాటౌట్) కూడా దీటుగా ఆడుతుండటంతో టీమిండియా మీద ఒత్తిడి పెరిగింది. ఇద్దరి మధ్య 51 బంతుల్లో 100 పరుగుల పార్ట్?నర్?షిప్ నెలకొంది. ఈ సమయంలో కీపర్ పంత్ మంచి ప్లాన్ వేశాడు. అశ్విన్?కు ఎక్కడ బౌలింగ్ చేయాలో చెప్పి బ్రేక్ త్రూ అందించాడు. షంటోసాలిడ్ డిఫెన్స్?తో ఆకట్టుకుంటుండటంతో కెప్టెన్ రోహిత్ అతడి కోసం షార్ట్ లెగ్?లో శుబ్?మన్ గిల్?ను పెట్టాడు. బాల్ అంతగా టర్న్ కాకపోయినా బ్యాటర్?ను కన్?ఫ్యూజ్ చేయాలని అనుకున్నాడు. ఈ ఫీల్డింగ్?కు తగ్గట్లు అశ్విన్ బౌలింగ్ చేస్తూ పోయాడు. అయినా వికెట్ రాకపోవడంతో కీపర్ పంత్ తన మైండ్?కు పని చెప్పాడు. అశ్విన్?ను ఫుల్ లెంగ్త్?లో ఫ్లైటర్ డెలివరీస్ స్లోగా వేయమని అన్నాడు. అంతే అశ్విన్ నెక్స్ట్ బాల్ పంత్ చెప్పినట్లే వేయడం, దాన్ని డిఫెన్స్ చేయబోయి షంటో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగడం క్షణాల్లో అయిపోయాయి. మొదట రోహిత్ షార్ట్ లెగ్ ఫీల్డర్ పెట్టి షంటో మీద ప్రెజర్ తీసుకొచ్చాడు. ఆ తర్వాత అతడి బ్యాటింగ్? స్టైల్?ను అంచనా వేసి పంత్ కాస్త పైకి బాల్ వేయాలని అశ్విన్?కు సూచించాడు. ఇలా ముగ్గురు భారత స్టార్ల మాస్టర్?ప్లాన్?కు బంగ్లా కెప్టెన్ క్రీజును వీడాల్సి వచ్చింది. అతడు మరింత సేపు క్రీజులో ఉంటే ప్రమాదంగా మారేది.






### ఆకాశ్‌దీప్ పనికి షాకైన రోహిత్

భారత్-బంగ్లాదేశ్మధ్య రెండో టెస్ట్ మొదలైంది. కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ముందు రోజు వర్షం పడటంతో బౌలర్లకు పిచ్ నుంచి హెల్ప్ దొరుకుతుందనే ఉద్దేశంతో అతడు బౌలింగ్‌కు వెళ్లాడు. చెన్నై టెస్ట్?లో ఆడిన జట్టునే సెకండ్ టెస్ట్‌కూ కంటిన్యూ చేశాడు. వికెట్ స్పిన్‌కు అనుకూలిస్తుందనే వార్తల నేపథ్యంలో ముగ్గురు స్పిన్నర్లను ఆడిస్తారేమోనని అంతా అనుకున్నారు. కానీ హిట్‌మ్యాన్ మాత్రం అదే జట్టుతో బరిలోకి దిగాడు. అయితే బౌలింగ్ టైమ్‌లో పేసర్ ఆకాశ్‌దీప్ చేసిన ఓ పనికి రోహిత్ షాక్ అయ్యాడు. అసలేం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ జాకీర్ హుస్సేన్(0)ను ఆకాశ్‌దీప్ ఔట్ చేశాడు. అతడి బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు జాకీర్. ఆ తర్వాత నాలుగు ఓవర్ల గ్యాప్‌లో షాద్మన్ ఇస్లాం (24)ను పెవిలియన్‌కు పంపించాడు ఆకాశ్‌దీప్. అతడు వేసిన బాల్ గుడ్ లెంగ్త్‌లో పడి కాస్త స్వింగ్ అయి లోపలకు దూసుకొచ్చింది. ఆ డెలివరీని డిఫెన్స్ చేయడంలో షాద్మన్ ఫెయిల్ అయ్యాడు. అతడి ప్యాడ్స్‌కు తగిలింది బాల్. దీంతో ఆకాశ్‌దీప్ సహా ఇతర భారత ఆటగాళ్లు గట్టిగా అప్పీల్ చేశారు. అయితే రోహిత్ మాత్రం అది నాటౌట్ అనుకున్నాడు. బాల్ లెగ్ స్టంప్‌ను మిస్ అవుతోందని భావించి డీఆర్ఎస్ తీసుకోవడానికి నిరాకరించాడు. అయితే ఆకాశ్‌దీప్ మాత్రం రివ్యూ తీసుకోవాల్సిందేనని అతడ్ని కన్విన్స్ చేశాడు. బాల్ స్టంప్స్ మిస్ అయి వెళుతున్నట్లు కనిపించడంతో డీఆర్ఎస్ అక్కర్లేదు.. రివ్యూ వేస్ట్ అవుతుందని రోహిత్‌అనుకున్నాడు. కానీ ఆకాశ్‌దీప్ మాత్రం అది క్లియర్ ఔట్, డీఆర్ఎస్ తీసుకోమంటూ హిట్‌మ్యాన్‌ను ఒప్పించాడు. దీంతో రివ్యూ తీసుకోగా.. షాద్మన్ ఎల్బీడబ్ల్యూ అని తేలింది. దీంతో హిట్‌మ్యాన్ బిత్తరపోయాడు. భలే వికెట్ దొరికిందని సంతోషంలో మునిగిపోయాడు. తొలుత రివ్యూ తీసుకోమంటూ ఆకాశ్ ఒత్తిడి చేయడంతో సీరియస్ అయిన రోహిత్.. ఆ తర్వాత వికెట్ రావడంతో అతడి పనికి షాక్ అయ్యాడు. సీనియర్ అయిన తమ కంటే అతడు రివ్యూను కరెక్ట్‌గా జడ్జ్ చేయడంతో హ్యాపీ ఫీల్ అయ్యాడు. అందుకు ఆకాశ్‌ను మెచ్చుకున్నాడు. ఈ వీడియో చూసిన నెటిజన్స్ జూనియర్ షమి అంటే అలాగే ఉంటుందని అంటున్నారు. ఇక, ఈ మ్యాచ్ తొలి రోజు ముగిసేసరికి బంగ్లాదేశ్ 3 వికెట్లకు 107 రన్స్ చేసింది. మోమినుల్ హక్ (40 నాటౌట్), ముష్ఫికర్ రహీం (6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఎడతెరపి లేని వర్షం కారణంగా తొలి రోజు ఆటను నిలిపివేశారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..






# సముద్రతీరం నేపథ్యం.. ఆధిపత్యం పోరాటం

## కలగలిపి దేవర మూవీని వండిన కొరటాల శివ

జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివది క్రేజీ కాంబినేషన్. వీరిద్దరి కలయికలో 'జనతా గ్యారేజ్' వంటి సూపర్‌హిట్ సినిమా వచ్చింది. మళ్లీ ఎనిమిదేళ్ల తర్వాత ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం దేవర. సక్సెస్ కాంబో కావడం, ఆరేళ్ల తర్వాత తారక్ సోలోగా తెరపై కనిపిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. కథలకి వెళితే..ఎర్ర సముద్రం తీరంలో గల రత్నగిరి ప్రాంతంలో నాలుగు గ్రామాలు ఉంటాయి. బ్రిటీష్ కాలం నాటి చరిత్ర ఆ ఊరికి ఉంటుంది. ఆ ప్రాంత వాసులు తమ జీవనం సాగించడం కోసం మురుగ (మురళీ శర్మ) కోసం సముద్రం మార్గంలో అక్రమంగా రవాణా జరిగే సరుకును కోస్ట్‌గార్డ్‌లకు చిక్కకుండా మురుగకు అందజేయడం వారి పని. అలా వచ్చిన మొత్తంతో కుటుంబాన్ని పోషిస్తారు. ఆ నాలుగు గ్రామాల్లో ఒక గ్రామంలో నివశించే దేవర భయానికే భయం పుట్టించేంత వీరుడు. సముద్ర మార్గం గుండా వచ్చిన ఆయుధాల వల్ల తమ ప్రాంతానికి చెందిన ఓ పిల్లాడి ప్రాణం పోయిందని తెలిసి ఇకపై మురగ దగ్గర పని చేయకూడదని, మరో మార్గంలో పని చేసుకుందామని చెబుతాడు. అందుకు భైర (సైఫ్ అలీఖాన్) అంగీకరించడు. దేవరను తప్పించి తను సంద్రాన్ని శాసించాలనుకుంటాడు. దాంతో ఇద్దరి మధ్య అంతర యుద్ధం మొదలవుతుంది. దేవర మాత్రం ఊరికి దూరంగా ఉంటూ సంద్రం ఎక్కాలంటే భయపడేలా చేస్తాడు. దాంతో దేవర ప్రాణం తీయడానికి పన్నాగం పన్నుతాడు భైర. ఆ తర్వాత ఏం జరిగింది. అజ్ఞాతంలో ఉన్న తండ్రి దేవర కోసం భయం భయంగా ఉండే వర (ఎన్టీఆర్) ఏం చేశాడు. అసలు రత్నగిరి, ఎర్రసముద్రంలో ఏం జరిగింది అనేది కథ. రత్నగిరి అనే ప్రాంతంలో సముద్రం, అందులో జరిగే వ్యాపారం, ఆ ప్రాంతంలో బతుకుతెరువు కోసం పనిచేసే మనుషులు ఇతివృత్తంగా సాగే కథ ఇది. బ్రిటీష్ కాలం, ఎర్ర సముద్రం, ఆ ప్రాంత వాసుల ఘనత, ఆ సముద్రానికి కాపలాగా ఉండే దేవర కథను ఓ కేసును చేధించడం కోసం వచ్చిన పోలీస్ ఆఫీసర్ (అజయ్)కు సింగప్ప (ప్రకాశ్‌రాజ్)తో చెప్పిస్తూ కథను నడిపించారు. ఫస్టాఫ్ అంతా ఎర్ర సముద్రం కథ, దేవర, భైరవ పాత్రలు, పోరాటాలు, రత్నగిరిలో జాతర, ఆయుధ పూజ నేపథ్యంలో సాగుతాయి. ఇంటర్వెల్ బ్యాంగ్ నుంచి కథ ట్రాక్ తప్పిన ఫీల్ కలుగుతుంది. అప్పటి వరకూ 'అక్రమ ఆయుధాల రావాణాకు పని చేస్తున్నాం' అనే విషయం తెలియక ఆ పనిని వదిలేసి, కొత్త జీవితం మొదలు పెట్టాలనుకోవడం, అందుకు భైర అండ్ కో అంగీకరించపోవడం అంతా బాగానే సాగింది. దేవరను చంపాలనే స్కెచ్ వేసి దెబ్బ తిన్న భైర బృందం, సంద్రానికి కాపలాగా నేనుంటాను అని చెప్పి దేవర అజ్ఞాతంలోకి వెళ్లడం నుంచి కథ కాస్త గాడి తప్పినట్లు అనిపిస్తుంది. భైరను ఎలా అంతమొం దించాలన్నది రెండో పార్ట్‌లో చూడాలి అన్నట్లు ముగింపు పలికారు. దర్శకుడు కొరటాల శివ బలం రచన. తను తెరకెక్కించిన హిట్ చిత్రాలు చూస్తే.. కథలో బలం కనిపిస్తుంది. తారక్ నటన, పోరాటాలు, అనిరుద్ సంగీతం సినిమాకు ఎసెట్‌గా నిలిచాయి. సముద్రానికి రారాజుగా ఎన్టీఆర్ పాత్రను చూపించారు. ఆ పాత్రకు ఇచ్చిన ఎలివేషన్స్ ప్రేక్షకుల్ని, అభిమానుల్ని అలరిస్తాయి. సమ ఉజ్జీలాంటి రెండు పాత్రలను పవర్‌ఫుల్‌గా తెరపై చూపించారు. దేవరగా తండ్రి పాత్రలో, 'వర'గా యంగ్ ఎన్టీఆర్ పాత్రలో ఆకట్టుకున్నారు.శ్రీదేవి కూతురు జాన్వీకపూర్‌కు తెలుగులో తొలి చిత్రమిది. ఆమె పాత్ర గురించి మొదటి నుంచీ మాంచి ఎలివేషన్ ఇచ్చారు కానీ మూడు సీన్లు, ఓ పాటలకు పరిమితమైంది. విజువల్ ఎఫెక్ట్స్, ప్రొడక్షన్ డిజైన్, క్వాలిటీ విషయంలో నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. అండర్ వాటర్ సీన్స్‌కు బాగా ఖర్చు చేసినట్లు తెరపై కనిపిస్తోంది. రత్నవేలు కెమెరా పనితనం సినిమాకి హైలైట్. సంగీత దర్శకుడు అనిరుద్ నేపథ్య సంగీతంతో అలరించాడు. ఈ చిత్రంలో కొరటాల శివ గత చిత్రాల సన్నివేశాల పోలికలున్నాయి. ఆయన రచనపై ఇంకాస్త దృష్టి పెట్టుంటే అవుట్‌పుట్ మరోలా ఉండేది.



# కుర్రాళ్ల గుండెల్లో గుబులు రేపుతున్న రీతూ

తెలుగమ్మాయి రీతూ వర్మ గుర్తుందా. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన లు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా లు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. తెలుగమ్మాయి రీతూ వర్మ గుర్తుందా. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన లు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా లు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది ఈ భామ. ఆతర్వాత ల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా లో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది., 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే లో హీరోయిన్ గా చేసింది. నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం ల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని లు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న ల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ శ్రీవిష్ణు హీరోగా చేస్తున్న లో నటిస్తుంది. శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న స్వాగ్ లో హీరోయిన్ గా చేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా రీతూ వర్మ గ్లామరస్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మొత్తివరకు పద్దతిగా కనిపించిన ఈ చిన్నది .. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసింది.



# హీరోయిన్ల జాతకం మారిపోవాలంటే తెలుగు సినిమాలో చెయ్యాల్సిందే.!

## ప్రియాంక మోహన్ న్యూ

హీరోయిన్లకు సింగిల్ చాలు జాతకం మారిపోడానికి. ఇప్పుడు ఓ బ్యూటీ విషయంలో ఇదే జరుగుతుంది. మూడేళ్ళ గ్యాప్ తర్వాత టాలీవుడ్‌కు రీ ఎంట్రీ ఇస్తున్న ఈ భామకు..వరస ఆఫర్స్ స్వాగతం పలుకుతున్నాయి. ఆల్రెడీ క్రేజీ ప్రాజెక్ట్స్‌లో నటిస్తున్న ఆ హీరోయిన్‌కు.. తాజాగా మరో బంపర్ ఆఫర్ వచ్చింది. ఇంతకీ ఎవరా లక్కీ హీరోయిన్.? టాలీవుడ్‌లో మెల్లగా మళ్లీ ఫామ్‌లోకి వస్తున్న హీరోయిన్ ప్రియాంక మోహన్. ప్రస్తుతం తెలుగులో ఈమెకు వరస ఛాన్సులు వస్తున్నాయి. ప్రస్తుతం తెలుగులో ఈమెకు వరస ఛాన్సులు వస్తున్నాయి. ఇప్పటికే పవన్ కళ్యాణ్‌తో ఓజీలో నటిస్తున్నారు ఈ బ్యూటీ. సెట్స్‌పై ఉన్నపుడే నాని సరిపోదా శనివారంలో ఆఫర్ అందుకున్నారు. ఇది హిట్ అవ్వడంతో ప్రియాంక రేంజ్ మరింత పెరిగిపోయిందిప్పుడు. ఓజి షూటింగ్ ఇప్పట్లో మొదలయ్యేలా కనిపించట్లేదు. ఈ గ్యాప్‌లోనే సరిపోదా శనివారం పూర్తి చేసారు ప్రియాంక. తెలుగుతో పాటు తమిళంలోనూ ఫుల్ బిజీగా ఉన్నారు ఈ బ్యూటీ. అక్కడ జయం రవితో నటిస్తున్న బ్రదర్ దివాళికి విడుదల కానుంది. అలాగే ధనుష్ లో ఈమె చేసిన గోల్డెన్ స్పారో సాంగ్ యూ ట్యూబ్‌ను షేక్ చేస్తుంది. ప్రియాంక మోహన్‌కు తెలుగు నుంచి అవకాశాలు బాగానే వస్తున్నాయి. తాజాగా అనుదీప్ కేవీ, విశ్వక్ సేన్ లో ఈమె పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. త్వరలోనే షూటింగ్ మొదలు కానుంది. దీంతో పాటు మరో లోనూ ప్రియాంక ఫైనల్ అయ్యారని తెలుస్తుంది. మొత్తానికి కాస్త గ్యాప్ ఇచ్చినా.. ఖతర్నాక్ ప్రాజెక్ట్స్‌తో ఫామ్‌లోకి వచ్చారు ఈ బ్యూటీ.

# ఓటిటిలోకి వచ్చేసిన భలే ఉన్నాడే మూవీ



ఇటీవల పురుషోత్తముడు, తిరగబడరా సామి అంటూ వరుస చిత్రాలతో పలకరించిన రాజ్ తరుణ్ తాజాగా నటించిన భలే ఉన్నాడే సినిమా పక్షం రోజులకే డిజిటల్ స్ట్రీమింగ్‌కు రెడీ అయింది. సెప్టెంబర్ 13న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. గీత సుబ్రహ్మణ్యం' సిరీస్‌తో ట్రెండ్ సృష్టించిన దర్శకుడు శివ సాయి వర్ధన్ ఈ మూవీతో వెండితెరకు పరిచయమయ్యాడు. మనీషా కందుకూర్ హీరోయిన్‌గా నటించగా అభిరామి, హైపర్ ఆది, సింగీతం శ్రీనివాసరావు, లీలా శాంసన్, గోపరాజు రమణ వంటి నటులు కీలక పాత్రల్లో నటించారు. కథ విషయానికి వస్తే.. రాధ (రాజ్‌తరుణ్) వైజాగ్‌లోని ఓ మధ్యతరగతి కుర్రాడు. శారీ డ్రేపర్ (ఫంక్షన్‌లో అమ్మాయిలకు చీర కట్టే వృత్తి) పని చేస్తుంటాడు. తల్లి గౌరి( అభిరామి) బ్యాంక్ ఉద్యోగి. కృష్ణ (మనీషా కంద్కూరు) మోడ్రన్ గర్ల్. ప్రేమ, పెళ్లి విషయాల్లో కొన్ని ఆలోచనలతో ఉంటుంది. అయితే రాధను చూడకుండా, ఎవరో తెలియకుండానే శారీ డ్రేపర్‌గా ఉన్న పరిచయంతో రాధతో ప్రేమలో పడుతుంది. తర్వాత రాధ కూడా ప్రేమలో పడతాడు. ఓ సమయంలో కృష్ణ అవకాశమిచ్చినా రాధ హద్దు మీరకుండా పద్ధతిగా ఉంటాడు. కొంత కాలానికి పెద్దల అంగీకారంతో వీళ్లిద్దరూ పెళ్లికి సిద్ధమై నిశ్చితార్థం జరుగుతున్న సమయంలో కృష్ణ స్నేహితురాలు ఆమెకు ఓ విషయం చెబుతుంది. దీంతో కృష్ణకు రాధ వ్యక్తిత్వంపై అనుమానం ఏర్పడి రాధ సంసారానికి పనికొస్తాడా లేదా అని పరీక్షించడానికి ప్రయత్నం చేస్తుంది. తర్వాత ఏమైంది. పీటల దాకా వచ్చిన పెళ్లి ఎందుకు ఆగింది అనేది మిగతా కథ.

Printed, Published and Owned by **Adula Thirupathi**, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**